



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 290 | గురువారం 16 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


## సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

బెల్టు దుకాణాల ద్వారా విక్రయిస్తే బెల్టు తీయండి

ఆర్టీజీఎస్ లో జరిగిన సమీక్షలో ఎక్సైజ్ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి

2లో



## డేటా సెంటర్ ప్రెస్‌మీట్‌తో ఆకట్టుకున్న లోకేష్..

మంత్రి నారా లోకేష్ పనితీరుపై టెక్ నిపుణుడు శ్రీధర్ నల్లమోతు ప్రశంసలు

డేటా సెంటర్ పురోగతిపై లోకేష్ ప్రెస్‌మీట్‌ను విశ్లేషించిన నల్లమోతు

భావోద్వేగాలకు బదులు ఫ్యాక్ట్స్, ఫిగర్స్‌తో మాట్లాడటం లోకేష ప్రత్యేకత అని కితాబు

కంపెనీలను తీసుకురావడమే కాకుండా స్థానిక యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి

2లో



## పాదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ

భారీ బహిరంగ సభకు బ్రహ్మాండమైన ఏర్పాట్లు

రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని

శ్రీశైల దివ్యక్షేత్రంలో మహాదేవుణి? దర్శించుకోనున్న ప్రధాని మోదీ

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ

2లో



సీఎం చంద్రబాబు 'ఉక్కు' సంకల్పంతో

స్టీల్ ప్లాంటుకు 2,400 కోట్ల సాయానికి ఉత్తర్వులు

మూడేళ్ల వరకూ విద్యుత్, నీటి చార్జీలకు ఊరట

డబ్బుకు బదులు ప్రిఫరెన్షియల్ షేర్లు చాలన్న ప్రభుత్వం

నాడు స్టీల్ ప్లాంట్ విద్యుత్ చార్జీల చెల్లింపునకు మూడు నెలలు గడువు కోరినా జగన్ ససేమిరా

2లో

# విశాఖ ఉక్కుకు భరోసా



## పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టాం



పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ శాఖ పునర్వ్యవస్థీకరణతో మెరుగైన సేవలు అందించగలమని పేర్కొన్నారు. ఈ రోజు(బుధవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌తో వారు పలు కీలక అంశాలపై చర్చించారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టినందుకు పవన్ కల్యాణ్‌కి ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

2లో

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి

దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు

ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

2లో



# నేడే రాష్ట్రానికి ప్రధాని రాక

2లో



13 వేల కోట్లకు పైగా పనులకు శ్రీకారం, ప్రారంభోత్సవాలు

డ్రోన్ సిటీకి ప్రధాని శంకుస్థాపన

శ్రీశైల మల్లన్న, భ్రమరాంబకు పూజలు - 'జీఎస్టీ 2.0'పై కర్నూలులో సభ - ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం

రాష్ట్ర మంత్రులంతా కర్నూలులోనే

ఏపీ... ఇప్పుడు ట్రెండింగ్!

# సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ వేయండి



ఏసీబీ కోర్టు బెయిల్ వ్యవహారంలో ఎంపీ మిథున్‌రెడ్డికి హైకోర్టు ఆదేశం

తదుపరి విచారణ 29కి వాయిదా

2లో

ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ కోసం మంత్రి నివాసానికి వచ్చిన పోలీసులు

వాగ్వాదానికి దిగిన సురేఖ కుమార్తె సుస్మిత

తమ కుటుంబంపై సీఎం రేవంత్, పొంగులేటి, వేం నరేందర్ కుట్రలు చేస్తున్నారని ఆరోపణలు

రెడ్లు అంతా కలిసి బీసీ మంత్రి అయిన తన తల్లిని అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఫైర్

2లో



# మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు హైడ్రామా

# మార్కెట్లోకి కల్తీ మద్యం తెచ్చింది జగనే

2లో

మంత్రి కందుల దుర్గేష్



# సురక్షా యాప్‌తో స్కాన్ చేశాకే మద్యం విక్రయాలు

రాష్ట్రంలో ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. బుధవారం ఆర్టీజీఎస్‌లో నిర్వహించిన సమీక్షలో ఎక్సైజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గతంలో మద్యం దుకాణాలను డిజిటలైజ్ చేయలేదని అందుకే క్రిమినల్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని ముఖ్యమంత్రి అన్నారు. నకిలీ మద్యాన్ని తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నించారని అన్నారు. యాచకుడు చనిపోయినా దానిని మద్యం కేసుగా మలిచే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. మద్యం కుంభకోణంలో ఉన్న వ్యక్తులు దీనిని రాజకీయం చేసి గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధపడ్డారని అన్నారు. గతంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారించారన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాల ద్వారా విక్రయాలు చేసేందుకు ప్రయత్నిస్తే పీడీ యాక్టు ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే దీని కోసం చట్టాన్ని కూడా సవరించడానికి సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెల్టు దుకాణాల నిర్వహణలో ఏ పార్టీ వారున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బార్ కోడ్ స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేసేలా అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. స్కాన్ చేసిన వెంటనే వివరాలు తెలిసేలా డిజిటల్ బోర్డును కూడా మద్యం దుకాణంలో వద్ద ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బాటిల్ ధర, నాణ్యత, తయారీ వివరాలు తెలిసేలా ఈ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**త్వరలో బీర్ బాటిళ్లకూ బార్ కోడ్ పెట్టండి** రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌తో స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నెల 13 తేదీ నుంచి సురక్షాయాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.

ఈ యాప్‌ను ఇప్పటి వరకూ 27 వేల మందికి పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని ఎక్సైజ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా 53,430 మంది మద్యం బాటిల్లను స్కాన్ చేశాకే మద్యం కొనుగోలు చేశారని తెలిపారు. ఇందులో 50,394 బాటిళ్లకు సంబంధించిన వివరాలు అక్కడికక్కడే కొనుగోలుదారులకు తెలిశాయని వివరించారు. 1348 మంది సరైన సమాచారాన్ని ఎంటర్ చేయకపోవటంతో ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని 1248 మంది స్కాన్ చేసినట్టు అధికారులు వివరించారు.

లొకేషన్ ఆధారంగా వీటిని గుర్తించామని ముఖ్యమంత్రికి తెలిపారు. యాప్ స్కాన్ ద్వారా చేస్తున్న విక్రయాల్లో ఒక్క నకిలీ మద్యం బాటిల్ కూడా వెలుగు చూడలేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత పకడ్బందీగా వ్యవస్థను తయారు చేయాలని ఆదేశించారు. త్వరలోనే బీర్ బాటిళ్లకు కూడా బార్ కోడ్ ను పెట్టాలని సూచించారు. ఈ అంశంలో ప్రజల్లో విశ్వాసం పెంచేలా చూడాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# పొదుపు పండుగ వేడుకలకు ప్రధాని మోదీ రాక..

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపడుతోంది. జీఎస్టీ సంస్కరణల నిర?యాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తోంది. దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం వల్ల రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 8 వేల కోట్ల మేర భారం తగ్గుతుందని అంచనా. ఈ క్రమంలో ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర?యాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేపడుతోంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి విచ్చేయనున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు. సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణి?, శక్తిపీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోదీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఏపీలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**జీఎస్టీ సంస్కరణలపై భారీ ప్రచారం... సభకు భారీ ఏర్పాట్లు** జీఎస్టీ 2.0 నిర?యంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగస్వామ్యమైంది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జీఎస్టీ సంస్కరణలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. వివిధ విద్యా సంస్థల్లో జీఎస్టీ సంస్కరణలపై రకరకాల పోటీలు నిర్వహించారు. వినియోగదారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా కూటమికి చెందిన మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా విస్తృతంగా పాల్గొన్నారు. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో, ఇప్పుడు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు, మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జీఎస్టీ సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికి చెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతం 90 వేలకు పైగా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమం విజయవంతం అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని పాల్గొననున్న భారీ బహిరంగ సభను అంతే విజయవంతం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను పర్యవేక్షిస్తున్నారు. సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదులుకుని, పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీగా ప్రజలు ఈ సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. సుమారు 1800 మంది పోలీసు బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం** ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. జీఎస్టీ సంస్కరణలపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శిస్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను, ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారం రోజుల నుంచి మకాం వేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షించారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ సమిష్టిగా సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించుకుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని** కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా నరేంద్ర మోదీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ. 13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోదీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా, రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ. 9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా, రూ. 1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించనున్నారు. రూ. 2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

## డేటా సెంటర్ ప్రెస్‌మీట్‌తో ఆకట్టుకున్న లోకేష్..

ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు, దార్శనికతపై ప్రముఖ టెక్నాలజీ నిపుణుడు, 'కంప్యూటర్ మ్యాగజైన్' వ్యవస్థాపకుడు శ్రీధర్ నల్లమోతు ప్రశంసల వర్షం కురిపించారు. ఈరోజు డేటా సెంటర్ ప్రాజెక్ట్ పురోగతిపై లోకేష్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌ను విశ్లేషిస్తూ, ఆయన నాయకత్వ లక్షణాలను ప్రత్యేకంగా అభినందించారు. భావోద్వేగాలకు తావివ్వకుండా కేవలం వాస్తవాలు, గణాంకాల (ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్) ఆధారంగా లోకేష్ మాట్లాడే విధానం అంతర్జాతీయ స్థాయి బిజినెస్ లీడర్లలో మాత్రమే కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దాదాపు 30 ఏళ్లుగా టెక్నాలజీ రంగంలో ఉన్న నిపుణుడిగా తాను లోకేష్ మాటలను నిశితంగా గమనించానని శ్రీధర్ తెలిపారు. ఒక ప్రాజెక్ట్‌ను 12 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, కొన్ని అనుమతుల కారణంగా 13 నెలలు పట్టిన విషయాన్ని కూడా లోకేష్ దాపరికం లేకుండా, పూర్తి వివరాలతో వివరించడం ఆయనకున్న స్పష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి 'గ్రోత్ మైండ్‌సెట్' ఉన్న నాయకులు మాత్రమే ఒక అంశంపై దీర్ఘకాలం దృష్టి సారించి, అడ్డంకులను అధిగమిస్తూ లక్ష్యాన్ని చేరుకోగలరని విశ్లేషించారు. "ఒక నాయకుడిగా ఎన్నో పనుల మధ్య సమన్వయం చేసుకుంటూ, ఒక ప్రాజెక్టు పురోగతిని ట్రాక్ చేస్తూ, దాన్ని విజయవంతంగా ఒక దశకు తీసుకురావడం కమిట్‌మెంట్ ఉన్నవారికే సాధ్యం. లోకేష్ మాటల్లో ఆ కష్టం, తపన స్పష్టంగా కనిపిస్తున్నాయి," అని శ్రీధర్ నల్లమోతు అన్నారు. కేవలం కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడమే కాకుండా, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) పై కూడా ప్రభుత్వం దృష్టి సారించడం లోకేష్ సుదీర్ఘ విజన్‌కు నిదర్శనమని కొనియాడారు. ప్రతిపక్షాల విమర్శలపై కూడా ఎక్కడా సంయమనం కోల్పోకుండా, తిరిగి అభివృద్ధి ఎజెండాపైకి రావడం ఆయన పరిణతిని చూపిస్తోందన్నారు. చంద్రబాబు నాయుడు తర్వాత రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దగల సత్తా, ప్రపంచంలోని ఏ సంస్థనైనా ఒప్పించి ఏపీకి తీసుకురాగల సామర్థ్యం లోకేష్‌లో కనిపిస్తున్నాయని శ్రీధర్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి ఆచరణాత్మక దృక్పథం ఉన్న నాయకుడు తెలుగు సమాజానికి లభించడం ఒక అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తాను ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన వ్యక్తిని కాదని, పూర్తిగా తటస్థుడిగా, రాష్ట్ర భవిష్యత్తును ఆకాంక్షించే వ్యక్తిగా మాత్రమే ఈ విశ్లేషణ చేస్తున్నానని శ్రీధర్ నల్లమోతు స్పష్టం చేశారు.

# విశాఖ ఉక్కుకు భరోసా

విశాఖపట్నం స్టీల్ ప్లాంటును ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. విద్యుత్, నీటి చార్జీల భారం దాదాపురూ. 2,400 కోట్లను రెండేళ్ల వరకు భరించడానికి అంగీకరిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. వీటిని పదేళ్ల వరకూ చెల్లించాల్సిన అవసరం లేదని, తర్వాత ఆ మొత్తానికీ ప్లాంటులో ప్రిఫరెన్షియల్ షేర్లు ఇస్తే చాలని సూచించారు. విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం విక్రయానికి పెట్టిందని, ప్రైవేటీకరణ చేస్తుందని వైసీపీతో పాటు ఇతర ప్రతిపక్షాలు కొద్దికాలంగా పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. వారం క్రితం నర్సీపట్నం పర్యటనకు వచ్చిన మాజీ సీఎం జగన్ స్టీల్ ప్లాంటు ఉద్యోగులను తన వాహనం వద్దకు పిలిపించుకొని వారి నుంచి సమస్యలపై లేఖ అడిగి తీసుకున్నారు. అయితే.. ఇదే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ ఉక్కు కార్మిక సంఘ నాయకులు వచ్చి కలుస్తామంటే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఎన్నో ప్రయత్నాల అనంతరం ఆయన విశాఖపట్నం వచ్చినప్పుడు విమానాశ్రయం లాంజ్‌లో కొద్దిసేపు వారితో మాట్లాడారు. విశాఖ ఉక్కు యాజమాన్యం తమకు నెల నెలా జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేకపోతున్నదని కార్మిక నాయకులు జగన్ వద్ద వాపోయారు. నెలకు రూ. 100 కోట్ల విద్యుత్ బిల్లు వస్తోందని, వాటిని కూడా చెల్లించలేకపోతున్నారని, ఈపీడీసీఎల్ అధికారులు వారం వారం వచ్చి బ్యాంకులో ఎంత ఉంటే అంత తీసుకుపోతున్నారని, దీనివల్ల జీతాలు మరింత ఆలస్యం అవుతున్నాయని వివరించారు. ఓ మూడు నెలలు విద్యుత్ బిల్లుల చెల్లింపునకు గడువు ఇవ్వాలని వారు అభ్యర్థించగా జగన్ తిరస్కరించారు.

# నేడే రాష్ట్రానికి ప్రధాని రాక..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం రాష్ట్ర పర్యటనకు వస్తున్నారు. రూ. 13,400 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. శ్రీశైలంలోనూ పర్యటించనున్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' సభ ముఖ్య ఉద్దేశం. రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా.. వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేశారు. జాతీయ స్థాయి ప్రాధాన్యంతో కర్నూలులో జరిగే సభకు స్వయంగా ప్రధాని హాజరవుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీశైలం, కర్నూలులో మోదీ పర్యటన కోసం పది రోజులుగా విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు బుధవారం అధికారులు, మంత్రులతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ప్రధాని పర్యటన ఇలా...** ప్రధాని మోదీ తొలుత శ్రీశైలానికి చేరుకుని జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రాలు దర్శించుకుంటారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్నూలు నగర శివారులోని రాగ మయూరి గ్రీన్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో కలసి అక్కడికి సమీపంలోనే ఉన్న సభా వేదిక వద్దకు వెళతారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న డ్రోన్ సిటీకి మోదీ శంకుస్థాపన చేస్తారు. దీంతోపాటు రూ. 13 వేల కోట్లకుపైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం... 'సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్' సభలో పాల్గొంటారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు, ప్రయోజనాలను వివరిస్తారు. మొత్తంగా ఆరున్నర గంటలపాటు మోదీ పర్యటన ఉంటుంది.

# సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ వేయండి

మద్యం కేసులో బెయిల్ ఇస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేయాలన్న సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. పిటిషన్‌పై విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిథున్‌రెడ్డికి గత నెల 29న బెయిల్ ఇస్తూ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పులో ప్రస్తావించిన పలు అంశాలు కేసు దర్యాప్తు మొత్తాన్ని బలహీనపర్చేలా ఉన్నాయని సీఐడీ తన పిటిషన్‌లో పేర్కొంది. గత విచారణలో ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి అనుబంధ పిటిషన్‌పై నిర?యం తీసుకొనేవరకు బెయిల్ పిటిషన్లపై విచారణ జరపవద్దంటూ ఏసీబీ కోర్టుకు సూచించింది. ఈ వ్యాజ్యం బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్లు వేసిన నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. మిథున్ రెడ్డి బెయిల్ రద్దు కోసం వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా.. ఇతర నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ జరపకుండా వేచి ఉండాలన్న ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుపట్టిందన్నారు. సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. ఒత్తిడి చేసి ఉత్తర్వులు పొందామని చెప్పడాన్ని ఆక్షేపించారు. అనుబంధ పిటిషన్‌పై నిర?యం వెల్లడించే వరకు వేచి ఉండాలని మాత్రమే హైకోర్టు ఆదేశించిందన్న విషయాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసులో మెరిట్స్ ఆధారంగా ఏసీబీ కోర్టు, హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కౌంటర్ దాఖలుకు మిథున్‌రెడ్డిని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేశారు.

# మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు హైడ్రామా

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ వ్యవహారం సంచలనంగా మారింది. ప్రభుత్వం సుమంత్‌ను మంగళవారమే ఓఎస్డీ పోస్టు నుంచి తొలగించగా.. బుధవారం ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని మంత్రి నివాసంలో సుమంత్ ఉన్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి మఫ్టీలో అక్కడికి వెళ్లారు. ఈ సమయంలో మంత్రి కొండా సురేఖ నివాసం వద్ద హైడ్రామా చోటుచేసుకొంది. అక్కడికి వచ్చిన టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కొండాసురేఖ కుమార్తె సుస్మిత వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ ఇంటి బయటికి వచ్చారు అదే సమయంలో జూబ్లీహిల్స్ పోలీసులు, మీడియా కూడా అక్కడికి చేరుకున్నారు. మంత్రి సురేఖ కారులో బయటికి వెళ్లిపోగా.. సుస్మిత మీడియాతో మాట్లాడారు. అయితే తన నియోజకవర్గం హుజూర్‌నగర్ పరిధిలో ఉన్న డెక్కన్ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధులను సుమంత్ రివాల్వర్‌తో బెదిరించారని మంత్రి ఉత్తమ్ సీఎంకు ఫిర్యాదు చేశారని.. ఆ కారణంతోనే మాజీ ఓఎస్డీ అరెస్టుకు రంగం సిద్ధమైందనే ప్రచారం జరుగుతోంది. మరోవైపు టాస్క్‌ఫోర్స్ పోలీసులు వచ్చిన సమయంలోనే కొండా సురేఖ సుమంత్‌ను తన కారులో ఎక్కించుకుని వెళ్లిపోయారని సమాచారం. అయితే ఏకంగా మంత్రి నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు రాత్రి సమయంలో వెళ్లడం, ఆమె ఓఎస్డీగా పనిచేసి, ఉద్యోగం నుంచి తొలగింపునకు గురైన వ్యక్తిని అరెస్టు చేయడానికి ప్రయత్నించడం చర్చనీయాంశంగా మారింది.

**రెడ్లు అంతా కలసి మాపై కుట్ర: సురేఖ కుమార్తె సుస్మిత** సుమంత్‌ను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులతో కొండా సురేఖ కుమార్తె వాగ్వాదానికి దిగారు. "మేం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నామా? వేరే ప్రభుత్వంలో ఉన్నామా? సుమంత్ మా ఇంట్లో ఉన్నాడు.. అయితే తప్పేంటి? మేం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నాం. ప్రభుత్వంలో ఉన్నవారిపై ఇలా వ్యవహరించడమేమిటి?" అని పోలీసులపై మండిపడ్డారు. అనంతరం అక్కడికి వచ్చిన మీడియాతో సుస్మిత మాట్లాడారు. తన తల్లి సురేఖను, తండ్రి కొండా మురళిని వేధించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బం?ధువులకు చెందిన డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యాన్ని సుమంత్ ఆయుధం చూపించి బెదిరించారంటూ పోలీసులు కేసు పెట్టారని.. తన తండ్రిని కూడా ఇరికించాలనే కుట్రతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, మరికొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "డెక్కన్ సిమెంట్స్ కంపెనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి కొన్నిరోజుల క్రితం సుమంత్‌ను పిలిపించి మాట్లాడారు. అనంతరం వారిద్దరూ కలిసి డెక్కన్ సిమెంట్స్ కంపెనీకి వెళ్లారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు. మరి సుమంత్‌పై కేసుపెట్టిన పోలీసులు రోహిన్‌రెడ్డిని ఎందుకు విస్మరించారు?" సుస్మిత ప్రశ్నించారు. బీసీ మంత్రి అయిన తన తల్లిని అణగదొక్కేందుకు పార్టీలోని రెడ్లు అంతా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు రాహుల్‌గాంధీ బీసీల కోసం పనిచేస్తామని చెబుతుంటే.. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చర్యలతో బీసీలను తొక్కేస్తుందా? అని ప్రశ్నించారు. తన తండ్రికి ప్రాణభయం ఉందని పేర్కొన్నారు. వరంగల్ ఈస్ట్‌లో గతంలో వేం నరేందర్‌రెడ్డి పోటీచేసి ఓడిపోయారని గుర్తుచేశారు. ఇప్పుడు తమ కుటుంబాన్ని అణగదొక్కాలనే కుట్ర వెనుక వేం నరేందర్‌రెడ్డి, కడియం శ్రీహరితోపాటు సీఎం పాత్ర కూడా ఉందని ఆరోపించారు. **సీఎం పర్యటనకు దూరంగా సురేఖ** వరంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం గమనార్హం. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దశదిన కర్మలో పాల్గొనేందుకు రేవంత్ వరంగల్‌కు వచ్చారు.

# కేటీఆర్ తీరు హాస్యాస్పదం

## ఓటరు జాబితాలో తప్పిదాలు బీఆర్ఎస్ హయాంలోవే.. : మంత్రి శ్రీధర్‌బాబు

ఓట్ చోరీ అంశంలో పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న తీరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యవహారం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఓట్ చోరీ జరిగిన తీరును కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సాక్ష్యాధారాలతో సహా ప్రజల ముందు పెట్టి ఉద్యమిస్తుంటే కేటీఆర్ మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఓటరు నమోదు కార్యక్రమంలో జరిగిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. బీజేపీపాలిత రాష్ట్రాల్లో మాదిరిగానే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని సీట్లు ఓట్ చోరీకి పాల్పడే గెలిచినట్లు కేటీఆర్ చెప్పకనే చెప్పారన్నారు. మంత్రితో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్‌లో బుధవారం ప్రజల నుంచి వివిధ సమస్యలపైన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మీడియాతో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పేద వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్న నేపథ్యంలో జూబ్లీహిల్స్ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డిపై నమ్మకం ఏర్పడిందన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచి తీరుతాడన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇక మంత్రుల మధ్య ఎలాంటి విభేధాలూలేవని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. కాగా, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్తు సంక్షేమ బోర్డు ఏర్పాటు చే సి అవసరమైన నిధులు కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుకు బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈమేరకు మంత్రిని బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చాయి.

# పంచాయతీ పరిపాలన వ్యవస్థలో వినూత్న సంస్కరణలు చేపట్టాం

10వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ పవన్ కల్యాణ్ నూతన ఉత్తేజాన్నిఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పవన్ కల్యాణ్ పునర్వ్యవస్థీకరణ చేపట్టారని ఏపీ పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కానారేన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

## మార్కెట్లోకి కల్తీ మద్యం తెచ్చింది జగనే

కూటమి ప్రభుత్వం మద్యం విషయంలో పారదర్శకంగా పనిచేస్తుంటే వైసీపీ నాయకులు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాలు తెరిచారన్నారు. వైసీ పీ ప్రభుత్వంలో కల్తీ మద్యం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయార న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నవోదయం 2.0 ద్వారా నాటుసారాను పూర్తిగా నిర్మూలించామన్నారు. దాదాపు 21 జిల్లాలు నాటుసారా రహిత జిల్లాలుగా మార్చామని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో తప్పుడు పనులు చేసేవారిపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నా రు. ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# విధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి...






## రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ . ప్రణాళిక ప్రకారం అందరూ సమన్వయంతో పని చేయాలి. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలి. ఎవరికి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలి. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై డిజిపి సమీక్ష.

**కర్నూలు నంది పత్రిక........** అక్టోబర్ 16న కర్నూలులో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అడిషనల్ డిజి ఎన్.మధుసుధన్ రెడ్డి, ఐజి శ్రీకాంత్, డిఐజి లు కోయ ప్రవీణ్, గోపినాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ల తో కలిసి రాష్ట్ర డిజిపి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రధాని పర్యటన మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్, రూట్ మ్యాప్ , రాగమయూరి బహిరంగ సభ, గూగుల్ జియో మ్యాప్ ను తెర పై చూపిస్తూ రాష్ట్ర డిజిపి కి వివరించారు. ప్రధాని పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. బందోబస్తు విధులు నిర్వహించే ఐపియస్ అధికారులకు డిజిపి దిశా, నిర్దేశం చేశారు.ప్రధాని పర్యటనలో భద్రతా పరమైన అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్రింది స్థాయి పోలీసు సిబ్బందిని మానిటరింగ్ చేస్తూ బాగా పని చేయాలన్నారు. కేటాయించిన విధులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఎపి రాష్ట్ర డిజిపి మాట్లాడుతూ.ప్రదాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. బహిరంగ సభకు ఎక్కడి నుండి ఎన్ని బస్సులు వస్తున్నాయనే ప్రతి విషయం పై అవగాహన ఉండాలన్నారు. గ్యాలరీలలో ఉండే క్రౌడ్ పట్ల సెక్టార్ ఇంఛార్జ్ ఐపియస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్ షో ఉన్నచోట బ్యారికేడ్స్ , రోప్ పార్టీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరం అయితే వాలంటీర్ల సహాకారం తీసుకోవాలన్నారు. మ్యాన్ ప్యాక్ లలో ఉన్న ఛానెల్ ని ఇయర్ ఫోన్స్ కు కనెక్ట్ చేసుకుని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కి, పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. రోడ్డు మార్గాలు, ట్రాఫిక్ మళ్ళింపు, కాన్వాయ్ లు, ఎయిర్ పోర్టు, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ సభకు ఇరువైపుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా బస్సులు, ఆటోలు రోడ్డు పై ఆపకుండా ప్రక్కకు ఆపే విధంగా చూసుకోవాలన్నారు. అడిషనల్ డిజి ఎన్. మధుసుధన్ రెడ్డి ఐపియస్ మాట్లాడుతూ.... అవసరమైన చోట్ల, నన్నూరు టోల్ గేట్ దగ్గర అత్యవసరం అయితే పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్ షో ఉన్న చోట పబ్లిక్ గ్యాలరీలలో ముందు ఉన్న ప్రజలు లేచి నిలబడి గుమిగూడకుండా, వెనుక ఉన్న ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలన్నారు. బహిరంగ సభ వద్ద మఫ్టీ పోలీసులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.వివిఐపిలు వెళ్ళేంతవరకు ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, క ృష? కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, క ృష? కాంత్ పటేల్, సీతారాం,పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి,శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి , దేవరాజ్, సుమిత్ సునీల్ , కమాండెంట్ ఆనంద్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీ లు, డిఎస్పీలు ఉన్నారు.

# మోదీ సభకు తరలిరండి

### 19వ వార్డులో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంశంపై ప్రజల్లో విస్తృత ప్రచారం



**కర్నూలు నంది పత్రిక.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా, ఆయన పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బిజెపి పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించాయి. బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు, 19వ వార్డు గణేష్ నగర్ ప్రాంతంలో ఈ ర్యాలీ జరిగింది. మోదీ ప్రసంగించబోయే 'సూపర్ జీఎస్టీ' ప్రధానాంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరుతూ నాయకులు నినాదాలు చేశారు.ఈ బైక్ ర్యాలీని కల్లూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి నేత ృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలిందకొండ రవి మాట్లాడుతూ, ప్రధాని మోదీ రాష్ట్రానికి రావడం మనందరికీ గర్వకారణమని, జీఎస్టీ సంస్కరణల ద్వారా సామాన్యుడికి కలిగే ప్రయోజనాలను ప్రజలందరూ తెలుసుకోవాలని కోరారు. సభను చారిత్రాత్మక విజయం సాధించేలా పార్టీ శ్రేణులు క ృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాంమోహనరెడ్డి, మండల కార్యదర్శి శివలింగం, బీజేపీ సీనియర్ నాయకులు క ృష? మోహన్, కర్నూలు మండల కార్యదర్శి పాండు, ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ తదితర ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ గణేష్ నగర్ వీధుల్లో హోరెత్తిస్తూ ప్రజల ద ృష్టిని ఆకర్షించింది.

## శ్రేష్ట విద్యార్థుల స్థానికత అంశంపై వివిధ శాఖల మంత్రులను కలిసిన తల్లిదండ్రులు



**కర్నూలు నంది పత్రిక....** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సిల ఉచిత విద్యా పథకం శ్రేష్ట ద్వారా ఇతర రాష్ట్రాలలో చదివిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులను స్థానికులుగా పరిగణించి జీ.వో.ఎంఎస్.నం:20 నుండి మినహాయింపునిస్తూ 9 నుండి 12వ తరగతి వరకు ఇతర రాష్ట్రాలలో చదివిన వారికి ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు, హాస్టల్ వసతులను కల్పించాలని పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, ప్రకాష్, రాజు, నరసింహులు, మద్దయ్యలు ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే- టిటిడి బోర్డు పాలకవర్గ సభ్యులు ఎంఎస్ రాజులను కలిసి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులకు శాపంగా మారిందని, స్థానికేతర కోటాలో ఇంజనీరింగ్, వైద్య విద్యలలో సీట్లు కేటాయిస్తే లక్షల రూపాయల ఫీజులు కట్టుకోలేమని మంత్రుల ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారం అవ్వకపోతే మా పిల్లలకు ఉన్నత విద్యను దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ శ్రేష్ట విద్యార్థుల స్థానికత సమస్యని విద్యాశాఖ మంత్రి లోకేష్ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## జి.ఎస్.టి తగ్గింపు టూరిజం రంగానికి మంచి ఊతం -

### సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్.వేణు గోపాల్




**కర్నూలు నంది పత్రిక.....** జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సెట్కూరు మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లాడ్జి లు,రెస్టారెంట్ లు, ట్రావెల్స్ లలో ' సూపర్ జి యస్ టి సూపర్ సేవింగ్' పై ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా హరిత హోటల్, అతిధి లాడ్జి మరియు పిస్తా హౌస్ లలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడమైనది. సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్ .వేణు గోపాల్ మాట్లాడుతూ నూతన జి యస్ టి స్లాబు ల సవరణ వల్ల జిల్లా టూరిజమ్ రంగంలో బడ్జెట్ హోటళ్లలో 12% నుండి 5%, ప్రీమియం హోటళ్లలో రూమ్ లలో 18% నుంచి 12% వరకు తగ్గింపు చేయడం జరిగినదని దీనివల్ల జిల్లాలో టూరిజం కు ఆదరణ పెరుగుతున్నదని తెలిపారు. జి.ఎస్.టి తగ్గింపు వల్ల పర్యాటక ప్రాంతాలకు, తీర్థ యాత్రలకు వెళ్లేవారికి, వినోద, సాంస్కృతిక ప్రదేశాల సందర్శకులకు, వ్యాపార పరంగా వివిధ ప్రాంతాలకు సందర్శించే వారికీ చాల డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలాజి రవి చంద్ర మాట్లాడుతూ జి.ఎస్.టి-02 సంస్కరణల లో హోటళ్లు, రెస్టారెంట్లు, ట్రాన్స్పోర్ట్ ఆపరేటర్లకు ఆదరణ పెరిగిందని, హోటళ్ళు, లాడ్జిల యజమానులు ఈ తగ్గింపును బిల్లులో వినియోగదారులకు చూపించాలని తద్వారా వినియోగదారులలో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. టూరిజం ప్యాకేజీలు కూడా తగ్గాయని తద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న పుణ్య క్షేత్రాల సందర్శన కూడా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో టూరిజం మేనేజర్ వినోద్, సెట్కూరు సిబ్బంది శ్రీ శ్యామ్ కుమార్, కళా నిధీశ్ పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి వర్యుల కార్యక్రమం విజయవంతం చేసే విధంగా అని రకాల చర్యలు తీసుకున్నాం

### ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్



**కర్నూలు, నంది పత్రిక....** .ప్రధానమంత్రి వర్యుల కార్యక్రమం విజయవంతం చేసే విధంగా అని రకాల చర్యలు తీసుకుంటున్నామని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి వివరించారు..గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలో చేస్తున్న ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుండి వీడియో కానఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి లతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ ఏర్పాట్ల గురించి వివరిస్తూ వేదిక మీద చేస్తున్న ఏర్పాట్లు, ప్రధాన మంత్రి హెలిప్యాడ్ ఏర్పాట్లు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల హెలిప్యాడ్ ఏర్పాట్ల వివరాల గురించి, బ్యాక్ డ్రాప్ డిజైన్ గురించి ముఖ్యమంత్రి కి వివరించారు.. ఈరోజు రీ హార్సల్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు... ప్రజలకు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయం, త్రాగు నీటి సరఫరా గురించి వివరించారు... జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ప్రధాన మంత్రి వర్యుల పర్యటన కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్ల గురించి ముఖ్యమంత్రి గారికి వివరిస్తూ.. ప్రధాన మంత్రి గారికి 3 హెలిప్యాడ్ లు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి 2 హెలిప్యాడ్ నిర్మాణాలు 100 శాతం పూర్తయ్యాయి అన్నారు.. అందుకు సంబంధించిన బ్యారికెడింగ్ పనులు కూడా 100 శాతం పూర్తయ్యాయి అన్నారు.. పార్కింగ్ ప్రదేశంలో టాయిలెట్, విద్యుత్ సరఫరా, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు... సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు అని కూడా వెరిఫై చేసుకుంటున్నామన్నారు... విద్యుత్, త్రాగు నీటి సరఫరా, అంబులెన్స్ ఏర్పాట్లు, 20 బెడెడ్ హాస్పిటల్, 10. బెడెడ్ హాస్పిటల్ ఏర్పాట్ల, స్పెషలిస్ట్ డాక్టర్ ఏర్పాట్ల గురించి ముఖ్యమంత్రి కి వివరించారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రధాన మంత్రి వర్యుల పర్యటన కి సంబంధించి తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి ముఖ్యమంత్రి కి వివరించారు....వీడియో కానఫరెన్స్ లో ఐఏఎస్ అధికారి దినేష్, విజయ సునీత, డిల్లీ రావు, శౌర్యమాన్ పటేల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



# వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని నందికుంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. బుధవారం టిడిపి మండల నాయకులు జహ్రుల్లా ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైసీపీ కార్యకర్తలు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి, వార్డు మెంబర్లు చిన్న శంకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి లతో పాటు పలువురికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేస్తున్న సంక్షేమం అభివ ృద్ధిని చూసి వైసిపి పార్టీ నాయకులు టిడిపిలోకి రావడం జరుగుతుంది అన్నారు. టిడిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నందికొట్కూరు నియోజకవర్గం అభివ ృద్ధి జరిగింది అన్నారు. రాబోవు రోజుల్లో కూడా నియోజకవర్గం నుంచి మరింతమంది వైసీపీ నుంచి టిడిపిలోకి రావడం జరుగుతుంది అన్నారు. అనంతరం టిడిపిలోకి వచ్చిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ టిడిపి చేస్తున్న అభివ ృద్ధిని చూసి టిడిపి పార్టీలోకి రావడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో టిడిపి పార్టీ అభివ ృద్ధి కోసం పని చేస్తామన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్ల పై హోమ్ మంత్రి అనితతో చర్చించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక....** ఈ నెల 16వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనితతో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సమావేశమయ్యారు..కర్నూలు నగరంలోని మౌర్యన్ హోటల్ లో మంత్రితో సమావేశమైన ఆయన, ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతా వ్యవస్థల పర్యవేక్షణ పై చర్చించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామక ృష? , విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# శునకానికి పంచ దినకర్మ




**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 15 :** మనిషి మచ్చిక చేసుకున్న మొదటి జంతువులలో శునకానికి ప్రధాన పేరు ఉంది. వీటి ప్రవర్తన మరియు జీవనశైలి మనిషితో దగ్గర సంబంధం కలిగి ఉంటాయి. అత్యంత విశ్వాసపాత్రమైన జంతువులుగా పరిగణించబడతాయి. కుక్కలు తమ ఆనందాన్ని తోక ఊపడం ద్వారా వ్యక్తపరుస్తాయి. భారతదేశంలో కుక్కను కాలభైరవుడిగా పూజిస్తారు. కుక్క లక్షణాలలో విశ్వాసం స్నేహం విధేయత వంటి ప్రవర్తన లక్షణాలతో పాటు ఉల్లాసభరితమైన ప్రేమ సున్నిత స్వభావం కలిగి ఉంటాయి. మనిషి చనిపోతే ఆచారాల ప్రకారం దినాలు కర్మలు చేయటం సర్వసాధారణమైన విషయం. ఓ శునకం ప్రమాదంలో చనిపోతే ఆ ఇంటి యజమాని ఆ శు నకానికి అంత్యక్రియలు చేసి పంచ దిన కర్మలను నిర్వహించి ఆ శునకం పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామానికి చెందిన చలమయ్య అనే వ్యక్తి తుంగభద్ర డ్యామ్ లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించే సమయంలో 2022 సంవత్సరంలో ఓ చిన్న చిన్న తెచ్చి పెంచి పోషించాడు. పెరిగి పెద్దదైన శునకానికి జాక్ అని నామకరణం చేశారు. వీరి కుటుంబ పోషణలో జాక్ అనే శునకం ఇంట్లో ఓ కుటుంబ సభ్యుడిగా మారిపోయింది. ఈనెల 11న సంత జుటూరులో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో జాక్ మరణించింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయిపోయి సదరు శునకానికి అంత్యక్రియలు నిర్వహించారు. బుధవారం ఈ శునకానికి శ్రద్ధాంజలి ఘటించి పంచ దిన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అమెరికా నుంచి చమురు కొనుగోలు చేస్తాం కానీ: భారత్ షరతు

అమెరికా నుంచి చమురు కొనుగోలుకు భారత్ సిద్ధంగా ఉందని, అయితే సరైన ధర లభిస్తేనే ఈ అంశాన్ని పరిశీలిస్తామని భారత్ స్పష్టం చేసింది. ఈ మేరకు వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల నడుమ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. అమెరికా నుంచి చమురు దిగుమతికి సంబంధించిన ఒప్పందం కుదిరితే, భారత దిగుమతులపై ఉన్న 50 శాతం సుంకాలు తగ్గే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. గతంలో అమెరికా భారత్ 22-23 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం కొనుగోలు చేసేది కాదని రాజేశ్ తెలిపారు. సుమారు మరో 12 నుంచి 13 బిలియన్ డాలర్ల విలువైన చమురు కొనుగోలుకు అవకాశం ఉందని చెప్పారు. అయితే దీనిపై తుది నిర?యం రావాల్సి ఉంది. రష్యా నుంచి తక్కువ ధరకు ముడి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్నందుకు భారత్పై అమెరికా అధిక టారిఫ్ విధించిన విషయం తెలిసిందే.

## ఈపీఎఫ్ఓ కొత్త నిబంధనలు.. సామాన్యుడు ఎలా బతకాలంటూ విపక్షాల ఆగ్రహం

ఈపీఎఫ్ఓకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముందస్తు ఉపసంహరణలకు సంబంధించిన గడువును 2 నెలల నుంచి 12 నెలలకు పెంచడం, ఈపీఎఫ్ఓ మొత్తం ఉపసంహరణకు వేచి ఉండే కాలాన్ని కూడా 2 నెలల నుంచి 36 నెలలకు సవరించడం, ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో 25 శాతం కనీస నిల్వలు ఉండాలన్న నిబంధన తీసుకురావడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ కొత్త నిబంధనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

# వరిలో మానిపుండు తెగుళ్ళని అదుపు చేయాలి

## జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్ళ నివారణ

బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 16 : జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్లను నివారించవచ్చునని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామంలోని వరి పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. మండలంలో 30 వేల ఎకరాల్లో సాగుచేసిన వరి పంట ఈనే దశనుండి పక్ వ దశలో ఉన్నందున అకాల వర్షాలకు మబ్బులతో కూడిన వర్షం వలన వివిధ తెగుళ్ల ఉధ ృతి ఎక్కువగా ఉందని ఏఓ తెలిపారు. వరి పంటను పదే పదే ఒకే పొలంలో వేయడం వల్ల భూమి చౌడుబారుతుందని గంధక శాతం అధికమవుతుందని తెలిపారు. అలాంటి పొలాలలో 20-20-13 వంటి మందులను వాడరాదని ప్రతి రెండు సీజన్లకు ఒకసారి ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేట్ వేయడం ద్వారా జింకు లోపాన్ని నివారించవచ్చునని సూచించారు.

**జీవ శిలీంద్ర నాశకాలతో తెగుళ్ళ నివారణ** వరిలో వచ్చే తెగులు మరియు పురుగుల నివారణకు రసాయన మందులకు బదులుగా జీవ శిలీంద్ర నాశనలను ఉపయోగించాలని నారు నాటే ముందు సూడోమోనాస్ మిశ్రమాన్ని నారుమల్ల లో కలిపి నారు పట్టాలను 15 నిమిషాలు ఆ మిశ్రమంలో ముంచి నాటితే పంట ద ృఢంగా ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. ఎండు తెగులు, కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు సూడోమోనాస్ జీవ శిలీంద్ర నాశని ప్రతి 20 లీటర్ల పంపు నీటికి 100 మిల్లీల చొప్పున రెండు సార్లు పిచికారి చేయాలని ఏవో సూచించారు.

**కాటుక మాని పండు తెగులు**

పసుపు రంగు శిలీంద్ర బీజాల సముదాయం గింజల పై నలుపు రంగులోకి మారి పంట నష్టం కలుగజేస్తుందని ఏవో తెలిపారు. దీని నివారణకు పొలంలో గట్లపై కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని ఎకరాకి ఒక కిలో బాసిల్లస్ సబ్ డిలిస్ పొడి 25 కిలోలు బాగా చెవికిన పశువుల ఎరువుతో కలిపి భూమిలో చల్లిన తర్వాత పొలాన్ని కలియ దున్నాలని అన్నారు. కాపర్ హైడ్రాక్సైడ్ 77% 250 గ్రాములు ఎకరానికి పొట్ట దశ మరియు 50% పూత దశలో పిచికారి చేయాలని అన్నారు. 25 శాతం ఈసీ 200 మిల్లీలీటర్లు ఎకరానికి పొట్ట దశ మరియు 50% పూత దశలో పిచికారి చేయాలని అన్నారు. ప్రాఫి కొనజోల్ 25% ఒక్క మిల్లీలీటర్ నీటికి కలిపి పొట్ట దశలో మరియు వెన్నులు పైకి వచ్చు దశలో సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలని తెలిపారు. అనంతరం ఏ కోడూరు రైతు సేవ కేంద్రం నందు రిజిస్టర్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, ప్రియాంక పలువురు రైతులు పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక

సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల జిటిఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు చదువుతున్న %ఖ%.మోక్షజ్ఞ చౌదరి అండర్-19 బేస్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి జిల్లా కర్నూలులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థి తన క్రీడా నైపుణ్యంతో ముందంజలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గర్వకారణంగా ఉంది, ఇలాంటి ప్రతిభావంతులు క్రీడారంగంలో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకం, క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేస్తాయి, ఈ విద్యార్థి రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం . ఈ సందర్భంగా విద్యార్థి %ఖ%.మోక్షజ్ఞ చౌదరిని కళాశాల ప్రిన్సిపల్ డి. శ్రీనివాసులు, లెక్చరర్లు అంజయ్య చౌదరి, గోవిందస్వామి నాయక్,పి.బాలచంద్రుడు, బాలరాజు, విక్టర్ తదితరులు అభినందించారు.




## కోటి ఆశలతో సీమ ఎదురుచూపులు..

కరువు సీమను కనకరించి
మాపై కనక వర్షం కురిపించు
బీడు భూమి లాంటి మా హ ృదయాలలో
పచ్చని చిగుర్లను మొలపించు నరేంద్ర..
రాళ్ల సీమలో నీ చూపుల్ని నిలిపి
కరువు కోరలను నీవైనా పీకి
ఎడారి ప్రదేశాన్ని కాస్త
వసంత నీళ్లుచల్లి వెళ్ళవయ్యా%ా
కోటి ఆశలతో సీమజనం
సరి కొత్తగా నిన్ను చూడాలని
శూన్యపు బ్రతుకుల్లో వెలుగుల కోసం
నీ చిరునవ్వులు కురిపించవయ్యా..
అర్థాకలి సీమ కడుపులకు
పరమాన్నపు రుచులు అందించి
ఆనందపు పండుగను కల్పించి
సీమ ప్రజలను ఆశీర్వదించవయ్యా..
ఉపాధి లేక ఊర్లన్నీ ఖాళీ
వలసలతో వెళ్లిపోతున్న జనం
బక్క చిక్కిన బ్రతుకుల్లో నిరాశ నిండింది
ఆశాజ్యోతిగా నీవు నిలువవయ్యా..
ప్రక ృతికి మా సీమపై కనికరం లేదు
పచ్చని భూముల్లో పంట రాదు
అతివ ృష్టి అనావ ృష్టి మాకు సమానం
నీవే సమాధానం చెప్పి వెళ్ళవయ్యా%ా
దేశానికి నీవే పెద్దన్నవు
మా సీమ నోటికి గంజి నీళ్లే దిక్క
పరమాన్నపు రుచులు మాకు అందవు
నీ చేత్తో అమ ృతపు రుచులు పంచవయ్యా..
శ్రీశైల మల్లన్న కోరుకో వయ్యా
సీమ ప్రజల కోర్కెలను తీర్చమని
భ్రమరాంబ మల్లికార్జున ఆశీస్సులు
ప్రధానిగా మీపై సదా ఉంటాయయ్య..

కొప్పుల ప్రసాద్
నంద్యాల

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలుపుతాం



## - నంద్యాలలో రాష్ట్ర మంత్రుల బృందం సమీక్ష

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 15. (నంది పత్రిక ):నంద్యాల.... రాయలసీమ అభివ ృద్ధికి కేంద్ర బిందువైన ఉమ్మడి కర్నూలు జిల్లాలో అక్టోబర్ 16వ తేదీన జరగనున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రుల ఉన్నత స్థాయి బ ృందం ఈరోజు నంద్యాలకు చేరుకుంది. ఈ చారిత్రాత్మక పర్యటనను విజయవంతం చేసే కార్యాచరణపై చర్చించేందుకు నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రుల బ ృందం పార్టీ ముఖ్య నాయకులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో గౌరవనీయ మంత్రులు న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, పురపాలక మరియు పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే రాధాక ృష?, శాప్ చైర్మన్ రవి నాయుడు, నంద్యాల నియోజకవర్గ పరిశీలకులు ఆలం నర్సం నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు సంయుక్తంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి పెద్దపీట వేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన ప్రాంతానికి రావడం అత్యంత సంతోషదాయకమని . ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో 'డబుల్ ఇంజన్ సర్కార్' వేగంతో రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడానికి ఈ పర్యటన మరింత ఉత్తేజాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సభకు ఉమ్మడి కర్నూలు జిల్లా నలుమూలల నుండి లక్షలాదిగా తరలివచ్చే ప్రజలు, అభిమానులు, మరియు పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు . పోలీసు, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర?యించామన్నారు . ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఎలా పనిచేయాలనే దానిపై మంత్రులు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుండి ప్రజలను చైతన్యవంతం చేసి, సభకు తరలించే బాధ్యతను నాయకులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటన కేవలం ఒక రాజకీయ సభ కాదని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివ ృద్ధికి ఒక నూతన అధ్యాయం కానుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి పర్యటన ద్వారా ఈ ప్రాంతానికి నూతన పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి రాయలసీమ ప్రజల తరపున అపూర్వమైన, చారిత్రాత్మక స్వాగతం పలకడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని మంత్రుల బ ృందం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవీఆర్ ప్రసాద్ , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , శ్రీదేవి , జైనాబి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్ , కొండారెడ్డి , క ృపాకర్ , 14వ వార్డు ఖలీల్ , దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి , ఉప్పరి సురేష్ కుమార్ , గాలి చంద్రశేఖర్ , కామిని మల్లికార్జున , చిన్నంశెట్టి శ్రీనివాసులు , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల మండలం ,గోస్పాడు మండలం ఎంపీడీవోలు మరియు ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను పాటించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ సుధాకర్ నాయుడు



పోరుమామిళ్ల, అక్టోబర్ 15 (నంది పత్రిక ):పోరుమామిళ్ల పట్టణంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్థానిక పంచాయితీ కార్యాలయంలో ని అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రపరచుకొను విషయమై పిల్లలకు అవగాహనా కార్యక్రమంలో పోరుమామిల్ల మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గారు మాట్లాడుతూ చేతులు శుభ్రపరచడం ద్వారా అన్ని వ్యాధులకు దూరంగా ఉంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.సి.ఓబులేసు గారు, సచివాలయ ఏ.ఎన్.ఎం పోరుమామిలల్ల సచివాలయం-3 సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం.. నా ఫోన్ మీరే చెక్ చేసుకోండి: సీఎంకు జోగి రమేశ్ సవాల్

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన్ రావుతో తనకు సంబంధాలు న్నాయంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రంగా స్పందించారు.

# విభజన హామీలు మర్చిపోయారు తక్షణమే ప్రత్యేక హెూదా ఇవ్వాలి



## -ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ నందాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జ. లక్ష్మీనరసింహ యాదవ్

కర్నూలు. అక్టోబర్ 15. (నంది పత్రిక ):కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను మర్చిపోయిందని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసీసీ సభ్యులు కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల కిందట రాష్ట్రం విడిపోయినప్పుడు విభజన హామీ చట్టాల్లో పెట్టిన హామీలలో ప్రధానమైనది స్పెషల్ స్టేటస్ అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేదన్నారు. దానితోపాటు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చట్టంలో పెట్టినప్పటికీ నేటి కూడా మోడీ ప్రభుత్వం రాయలసీమ ఉత్తరాంధ్రప్రదేశ్ కు ఇవ్వలేదనీ విమర్శించారు. ఈ నెల 16 న భారత ప్రధాని మోడీ కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా రాయలసీమ ప్యాకేజీని తక్షణం అమలు చేయమని కాంగ్రెస్ పార్టీ పరంగా డిమాండ్ చేశారు. మోడీ ఇప్పటివరకు ఎన్ని అబద్ధాలు ఆడినా ఆంధ్ర ప్రజలు కాబట్టి మోసం చేసిన పట్టించుకోలేదన్నారు. నేడు మోదీ కర్నూలు వెళు తున్న సందర్భంగా తక్షణం రాయలసీమ ప్యాకేజీని అమలు చేయాలన్నారు. రాయలసీమ ప్రజలు దీనిపై స్పందించి ప్రధానమంత్రిని డిమాండ్ చేయలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ పార్టీ మోడీకి పూర్తి మద్దతు గా ఉన్నప్పటికీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాష్ట్రానికి రాయలసీమ ప్యాకేజీని తక్షణ అమలు చేసే విధంగా మోడీ పై ఒత్తిడి తీసుకురావాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని భాగస్వామి పార్టీల్ని డిమాండ్ చేశారు. తక్షణం రాష్ట్రానికి రావలసిన విభజన హామీలను అమలు చేయాలని నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానటువంటి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయినప్పటికీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు జిఎస్టి తగ్గించామని గొప్పలు చెప్పుకున్నటువంటి కూటమి ప్రభుత్వం నాయకులకు ఈ 8 సంవత్సరాలలో చిన్న తరహా మధ్యతరహా చిన్న వ్యాపార ఆస్తులు నుంచి దోపిడీ చేసి కార్పొరేటర్ శక్తులకు దోచి పెట్టాలని ఎదవ చేశారు ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అని ఈ రాష్ట్రంలో పది లక్షల మందికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగం భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తుంటే నేను బీసీ ప్రధానమంత్రిని చెప్పుకున్నటువంటి నరేంద్ర మోడీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రాయలసీమలో డిక్లరేషన్ లో రెండో రాజధాని నిర్మిస్తానని చెప్పి రాయలసీమ ప్రజలను తీవ్రంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు 8 సంవత్సరాల నుంచి జిఎస్టి పేరుతో ప్రజల నుంచి దోచుకున్న డబ్బు 200 కోట్లు ఖర్చుపెట్టి జీఎస్టీ తగ్గించాము అని ఉత్సవాలు జరుపుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటు ఒకవైపు ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు పేదవర్గా ఉన్నటువంటి బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ హాస్టల్లో సరైన వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాటి సొంత భవనాలు నిర్మాణం చేపడితే ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటారు గత వైసిపి ప్రభుత్వం లో ఈ సంక్షేమాష్టల అభివ ృద్ధి కూసే లేదు కనీసం కుటుంబంలో ఉన్న ఉంటాదనుకుంటే పట్టించుకునే నాధుడు లేరని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం ఇన్చార్జి గార్లపాటి మద్దిలేటి స్వామి జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి ఎన్నికల్లో జనార్ధన్ అసంఘటిత కార్మికుల చైర్మన్ పఠాన్ హబీబ్ ఖాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి జిల్లా అధికార ప్రతినిధి సంజీవ్ కుమార్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీనీ కర్నూలు రప్పించి రాయలసీమ కరువు కష్టాలు చెప్పాలన్న బైరెడ్డి కోరిక

## తండ్రి బైరెడ్డి కోరిక నెరవేరుస్తున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 15. (నంది పత్రిక ):భారత ప్రధాన మంత్రి హెూదాలో నరేంద్రమోడీనీ కర్నూలుకు రప్పించి రాయలసీమ కరువు కష్టాలు విన్నవించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రధాన కోరిక.రెండున్నర ఏళ్ల క్రితం బైరెడ్డి రాజశేఖరరెడ్డి భారతీయ జనతా పార్టీలో ఉంటూ కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలుగా ఉండేవారు. కర్నూలు కన్వెంక్షన్ హల్ లో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాయలసీమ 8 జిల్లాల నుంచి రాయలసీమ ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొనీ రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, రాష్ట్ర బడ్జెట్ లో జనాభా ప్రాతిపధికనా రాయలసీమకు రావాల్చిన నిధులు విడుదల చేయాలని, 2004 రాష్ట్ర విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం వెనుకబడ్డ జిల్లాల కోసం ఖుందేల్ తరహా రూ. 50 వేల కోట్ల ప్రత్యేక ఫ్యాకేజ్ నిధులు కేంద్రం విడుదల చేసి అన్ని రంగాల్లో వెనుకబడ్డ రాయలసీమను అభివ ృద్ధి చేయాలని, కేంద్ర ప్రభుత్వమే మంజూరు చేసిన తెలంగాణలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల, జమ్మలమడుగు వరకు 167%ఖ% జాతీయ రహదారి నిర్మాణం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద రూ. 1200 కోట్లతో క ృషా?నదిపై ఐ కానిక్ బ్రిడ్జి ( తీగల వంతెన) మంజూరు చేసింది. ఈ తీగల వంతెన వల్ల రాయలసీమ కరువు కు పరిష్కారం ఉండదని, ఐ కానిక్ బ్రిడ్జి స్థానంలో (తీగల వంతెన బదులు) బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేస్తే సంగమేశ్వరం వద్ద క ృషా? నదిలో సుమారు 60 టీఎంసీ నీరు నిలిచి రాయలసీమ ప్రాజెక్టులకు అంది తాగునీరు, సాగునీరు అందుతుందని, శ్రీశైలం ప్రాజెక్టుకు ఈ బ్రిడ్జి కం బ్యారేజ్ రక్షణగా ఉంటుందనీ, తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, నాగర్ కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ లోని 8 జిల్లాల్లో శాశ్వత కరువు నివారణకు ఉపయోగపడుతుందనీ, ఇది సాధ్యం కావాలంటే దేశాభివ ృద్ధికి అంకితమై పనిచేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని, తాను, జమ్మలమడుగు ఆదినారాయణ రెడ్డిలం బీజేపీ రాష్ట్ర కమిటీలో ఉన్నాం, బీజేపీ కేంద్రకమిటీ ద ృష్టికి తీసుకెళ్లి కర్నూలులో బీజేపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించి మన రాయలసీమ కష్టాలు మోడీకే విన్నవించుకుందాం అని రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులుగా రాయలసీమ ఉద్యమకారుల విస ృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రశంగించారు. అయితే సాధారణ ఎన్నికలు రావడం, టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డిని టీడీపీలోకి ఆహ్వానించడం, బైరెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరికి నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం, భారీ మెజారిటీతో టీడీపీ ఎంపీగా డాక్టర్ బైరెడ్డి శబరి విజయం సాధించడం విధితమే.ఇటీవల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్. శివ చరణ్ రెడ్డిలు ప్రధానమంత్రి నరేంద్రమోడీనీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం భూ కైలాసంగా విరాజీళుతున్న శ్రీశైలం వచ్చి శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శనం చేసుకువాలని ఆహ్వానించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతుల ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటన ఈ నెల 16 వ తేదీ ఖరారు అయింది.దీంతో రాజకీయ అపర చాణుక్యుడు, సుధీర్ఘ పరిపాలన అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనను రాష్ట్రాభివ ృద్ధికి ఉపయోగుంచుకునేందుకు ప్రణాళికవేసి శ్రీశైలం దర్శనం అనంతరం కర్నూలులో భారీ బహిరంగసభ ప్రధానమంత్రి కోసం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కోరికలు నేడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట హామీతో నెరవేరుతాయని ఆశీద్దాం.

# భూ అక్రమాలపై రెవెన్యూ శాఖ కొరడా!

### బద్వేల్ నియోజకవర్గంలో ఏడబ్ల్యూల్యాండ్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు నాటుతున్న అధికారులు




**బద్వేల్ అక్టోబర్ 15 (నంది పత్రిక ):** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో భూముల అక్రమ ఆక్రమణలపై రెవెన్యూ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది. గత నెల రోజులుగా నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఏడబ్ల్యూల్యాండ్లను (అసైన్డ్, ప్రభుత్వ భూములను) గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బద్వేల్ మండలం వీరపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 528-2లో సుమారు 3 ఎకరాల భూమిలో అధికారులు 15/10/2025 న హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. భూ అక్రమాలను అరికట్టేందుకు ముందుగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. గతంలో చోటుచేసుకున్న భూఅక్రమాలను పునరావ ృతం కాకుండా చూడాలని టిడిపి నియోజకవర్గ నాయకుడు రెవెన్యూ అధికారులకు సూచించినట్టు సమాచారం. ప్రజల భూములపై అక్రమాలు జరగకుండా కట్టడి చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**మర్రిపాడు అక్టోబర్ 15నంది పత్రిక :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చుంచులూరు ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య,మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పోలిరెడ్డి వెంకట రెడ్డి,ఉత్తమ సీఎంఆర్టీ అవార్డు గ్రహీత భాగ్యమ్మ లను సహచర ఉపాధ్యాయులు,గ్రామస్తులు,బంధుమిత్రులు చుంచులూరు ఉన్నత పాఠశాల నందు జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ జిల్లా,మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను వారి స్వస్థలాలలో సత్కరించడం మంచి సంప్రదాయమని,అవార్డు గ్రహీతలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి విద్యాభివ ృద్ధికి మరింతగా క ృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 ధనలక్ష్మి,చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్,కదిరినాయుడు పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర,,టి.ఎన్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ,విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి వెంకటరమణయ్య,విశ్రాంత ఉపాధ్యాయురాలు జొన్నా అరుణ,ఉపాధ్యాయులు, గ్రామస్తులు,బంధుమిత్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం 94 వ జయంతి వేడుకలు.




**మర్రిపాడు అక్టోబర్ 15 నంది పత్రిక :** భారతదేశ 11వ రాష్ట్రపతి, క్షిపని శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం దేశానికే మణిహారమని మర్రిపాడు గ్రంధాలయాధికారి ది వానపు నారాయణరావు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం అబ్దుల్ కలాం 94 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించడం జరిగింది అనంతరం ఆయన జీవిత విశేషాలను, రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఆయన చేసిన క ృషి సేవలను కొనియాడారు 1992 జూలై నుండి 1999 వరకు ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుడిగా, డి ఆర్ డి ఓ ముఖ్య కార్యదర్శిగా పనిచేసి పోక్రాన్ అణు పరీక్షలో రాజకీయ, సాంకేతిక పాత్ర నిర్వహించి మన దేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# "నరేంద్ర మోడీ గో బ్యాక్"

## నినాదాలతో ఎఐవైఎఫ్ నిరసన

### ప్రత్యేక హోదా, ఉక్కు పరిశ్రమ హామీలను నెరవేర్చని కేంద్రంపై ఏఐవైఎఫ్ ఆగ్రహం




**బద్వేల్, అక్టోబర్ 15 (నంది పత్రిక):** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ పనులు చేపట్టకుండానే కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి "గో బ్యాక్" అని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బద్వేలు సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దుల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ౦ రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ప్రత్యేక హోదా, రాయలసీమ ప్యాకేజీ, కడప ఉక్కు పరిశ్రమ వంటి విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు. ఉద్యోగ అవకాశాలు, అభివ ృద్ధి పేరుతో వాగ్దానాలు చేసినా, ఆచరణలో ఏమీ చేయలేదని మండిపడ్డారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని, కార్మిక హక్కులను తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ గారు ఆంధ్రప్రదేశ్ యువతకు చేసినది ఏమీ లేదని, అందుకే "గోబ్యాక్ నరేంద్ర మోడీ" అంటూ తమ వ్యతిరేకతను తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వరికుంట్ల శ్రీను, బద్వేలు ఏరియా నాయకులు క ృష?, పట్టణ అధ్యక్షులు మునిరత్నం, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం ఆరోగ్య శాఖ అధికారి హెచ్చరిక



**బద్వేల్, అక్టోబర్ 15 (నంది పత్రిక ):** లింగ నిర్ధారణ చేయించడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి. వెంగయ్య తెలిపారు. మండలంలోని అనంతరాజపురం గ్రామంలో బుధవారం విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం, గ్లోబల్ హ్యాండ్‌వాష్ డే సందర్భంగా సిఆర్పి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ శిరీష వ్యక్తి స్పృహ కోల్పోతే ఎలాంటి ప్రథమ చికిత్స ఇవ్వాలో డెమోన్స్ట్రేషన్ ద్వారా వివరించారు. విద్యార్థినీ, విద్యార్థులతో అంకితభావంతో సేవ చేయాలనే ప్రమాణం చేయించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య మాట్లాడుతూ, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాల్సిందిగా తల్లిదండ్రులను కోరారు. హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరామయ్య మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల పెరుగుదలని అరికట్టవచ్చన్నారు. లార్వా నిర్మూలనలో భాగంగా ఇంటింటి సర్వేలు చేస్తూ, అబేట్, బ్లీచింగ్ పొడి చల్లడం, నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాల విద్యార్థుల భోజనాలను పరిశీలించి, శుభ్రతపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రామ్మోహన్, మౌనిక,లక్ష్మీనారాయణమ్మ,ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




# రేపు కర్నూలులో ప్రధాని పర్యటన .

### కర్నూలులో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్



**కర్నూలు నంది పత్రిక.....**కర్నూలులో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సిసి కెమెరాల కంట్రోల్ రూమ్ ను , బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ బుధవారం స్వయంగా పరిశీలించారు. కర్నూలు నగర శివారు ఓర్వకల్లు మండలం, నన్నూరు టోల్ ప్లాజా దగ్గర రాగమయూరి గ్రీన్‌హిల్స్ లో 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ నిర్వహించనున్న సంధర్భంగా అడిషనల్ డిజి ఎన్ . మధుసుధన్ రెడ్డి , ఐజి శ్రీకాంత్, కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లతో కలిసి రాష్ట్ర డిఐజి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధాని మోదీ పర్యటించే ప్రదేశాలలో , హెలి ప్యాడ్ , బారికేడ్లు, విఐపి గ్యాలరీలు, కమాండ్ కంట్రోల్ , రోడ్డు మార్గాలు , ట్రాఫిక్ మళ్ళింపు, పార్కింగ్ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో పర్యటించి, భద్రతా ఏర్పాట్లను డిజిపి పరిశీలించారు. మోదీ పర్యటన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారుప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర డిజిపి వెంట డిఐజీలు కోయ ప్రవీణ్, సత్య యేసు బాబు, గోపీనాథ్ జెట్టి , సెంథిల్ కుమార్, ఫకీరప్ప కాగినెల్లి, సీతారాం, ఎస్పీలు విక్రాంత్ పాటిల్, జగదీష్, క ృష? కాంత్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, దీపికా పాటిల్, పరమేశ్వర్ రెడ్డి, చక్రవర్తి, శ్రీనివాసరావు, గంగాధర్ రావు, ధీరజ్ కునుబిల్లి , సుమిత్ సునీల్, ట్రైనీ ఐపిఎస్ అధికారులు, అడిషనల్ ఎస్పీ లు , డిఎస్పీలు ఉన్నారు.



## "యువ వైద్యులు శరీర నిర్మాణ శాస్త్రంలో పట్టు సాధిస్తే మంచి వైద్యులుగా రాణిస్తారు"...

### "అక్టోబర్ 15 ప్రపంచ అనాటమీ దినోత్సవం"....



**కర్నూలు నంది పత్రిక.....**యువ వైద్యులు శరీర నిర్మాణ శాస్త్రంలో మంచి పట్టు సాధిస్తే రోగనిర్ధారణ,చికిత్సలో మంచి ఫలితాలు సాధిస్తారని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ అన్నారు. అక్టోబర్ 15 ప్రపంచ అనాటమీ దినోత్సవం సందర్భంగా మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వైద్యుడు మొట్టమొదటగా శరీర నిర్మాణ శాస్త్రాన్ని తెలుసుకుంటేనే వైద్యరంగంలో ముందుకు వెళ్లగలడని అన్నారు. ప్రపంచ ఆధునిక మానవ శాస్త్ర నిర్మాణ స్థాపకుడు ఆండ్రియాస్ వేసాలియస్ మరణించిన వారోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ అనాటమీస్ట్స్ "గ్లోబల్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ అనాటమిని" 2025 సం. థీమ్ ప్రకటించిందని ఆమె తెలిపారు. విద్యార్థులు ప్రత్యేకంగా శరీర అంతర్గత నిర్మాణాలను బాడీ పెయింటింగ్స్ లో చూపిన విధానం చక్కగా వుందని, రంగులతో వేసిన విధానం బాగుందని కొనియాడారు. బాడీ పెయింటింగ్, శరీర అంతర్గత బాగాల ఆర్ట్ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ కమ్యూనిటీ విభాగపు అధిపతి డాక్టర్ సుధాకుమారి వ్యవహరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్, పి.జి డా. రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ ఆత్మ మిస్సైల్ మెన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు జిల్లా వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు అసెంబ్లీ గూడూరు అర్బన్ మండలం మరియు రూరల్ బాలజినగర్ బిజెపి కార్యాలయంలో భారతరత్న మాజీ భారత రాష్ట్రపతి ఏపీజేఅబ్దుల్ కలామ్ జయంతిని పురస్కరించుకొని నివాళులు హిందీ చీనీ భాయ్ భాయ్ అంటూ శాంతి దూత అవుదామని తన చేతగాని తనంతో చైనా కి భారత భూభాగాన్ని అప్పగించిన నాటి నెహ్రూ నుండి పహల్గామ్ తరువాత పాకిస్తాన్ ని పరిగెత్తించిన నేటి ఏర్పరచుకున్న రక్షణ పరిస్థితుల మధ్యలో ఉన్న ఒకే ఒక భారతీయ ఆత్మ మిస్సైల్ మెన్ శ్రీ అబ్దుల్ కలాం జయంతి నివాళులు అరర్పించిన కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జగదీష్ నాగేంద్ర కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న గూడూరు అర్బన్ మండల అధ్యక్షులు నవీన్ వేదవ్యాస్ ఈరన్న రాజు అదినారాయణ వెంకటేష్ గాలేన్న సుజాత రాముడు సూరి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను రక్షించుకోవాలి



### - కనీస వేతనాలు సాధించుకోవడానికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి, - ఏఐటీయూసీ, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 15( నంది పత్రిక)** బుధవారం ఏఐటీయూసీ ములుగు మండల మహాసభ గుంజ శ్రీనివాస్,పెద్ద కాసు వినోద్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్వహించిన మహాసభలో పాల్గొన్న, ఏఐటియుసి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి, జంపాల రవీందర్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం,కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండడానికి, నాలుగు కోడ్స్ గా కుదించడం జరిగింది అన్నారు,అంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎవరి ప్రయోజనాలకోసం పనిచేస్తుందో ప్రజలు,కార్మికులు, ఉద్యోగులు,ఆలోచన చేయవలసిన సమయం ఆసన్నమైందని వారు వారుఅన్నారు, కనుక పై చట్టాలను రక్షించుకోవడానికి, కనీస వేతనాలు సాధించుకోవడం కోసం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ, పాలకులు మాత్రం అమలు చేయడం లేదు అన్నారు, కనుక సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం పైన కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే బదులు వాటిని ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు, అలాగే కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ విధానాలను విరమించుకొని ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ఉద్యోగులుగానే గుర్తించాలని ప్రభుత్వం ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని స్కీం వర్కర్స్ అందరినీ రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు 26 వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మన హక్కులను సాధించుకోవడం కొరకు అన్ని వర్గాల ప్రజలు కార్మికులు ఉద్యోగులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జేఐటియుసి మండల అధ్యక్షులుగా పెద్దకాసు వినోద్ ప్రధాన కార్యదర్శిగా గుంజ శ్రీనివాస్ గారలతోపాటు 22 మందిని ఎదుర్కోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నరసయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు సామల రమ, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, ముత్యం కొమురయ్య, వీరన్న,శ్రవణ్,, కొత్తపెల్లి శ్రీనివాస్, రజిత, సంధ్య, లలిత, సంధ్య, సమత, గుండ్రెడ్డి శ్రీనివాస్, గుండె దీపిక,మల్రాజుల సమ్మయ్య,కమలక్క రమేష్,కుంకర స్వామి,కౌసల్య, శ్రీను, శిరీష,ప్రవీణ్, శ్రీకాంత్,జంపాల శ్రీనివాస్, ఎండి రంజాన్, నవ లోక,రజిత,లావుడే రాములు, కనక లక్ష్మి ఆసరి లక్ష్మి రాజకుమారి స్వరూప తదితరులు పాల్గొన్నారు



# భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన :- ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఎన్ఎండి ఫిరోజ్







**నంద్యాల:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు రేపు (అక్టోబరు 16, గురువారం) ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కర్నూలు నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగ మయూరి వెంచర్ లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి లు , వార్డు ఇంచార్జి లు మరియు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల టిడిపి రాష్ట్ర పరిశీలకులు ఆలం నర్సం నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు హాజరవుతున్న ఈ సభకు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, నంద్యాల నియోజకవర్గం నుండి సభకు తరలివెళ్లే ఏర్పాట్ల గురించి, ఇతర అంశాల గురించి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ లకు వారు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సభకు సంబంధించిన స్టిక్కర్లను విడుదల చేశారు ఈ సమావేశంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కౌన్సిలర్లు కండే శ్యాం సుందర్ లాల్, శ్రీదేవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు

## స్మశాన వాటికపై స్పందించిన ఈఓ స్పందనకు వందనం

### ముళ్ళ పొదలు తొలగిస్తాం - అభివృద్ధికి నివేదిక పంపిస్తాం.



**శిరివెళ్ల (అక్టోబర్ 15) -( నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక పట్ల శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈఓ అశ్వినీ కుమార్ స్పందించారు. స్మశాన వాటికలో నెలకొన్న ముళ్ల పోదలను త్వరలో తొలగిస్తామని అన్నారు. హిందూ స్మశాన వాటిక అభివృద్ధి ఇతర మౌలిక వసతుల కల్పనపై ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారికి నివేదిక పంపిస్తామని ఈఓ అశ్విని కుమార్ తెలియజేశారు. ప్రభుత్వ నివేదిక అనుమతులు మరియు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఆదేశాలు వెలువడిన వెంటనే స్మశాన వాటికలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గత ఏడాది స్మశాన వాటికలో నెలకొన్న అపరిశుభ్రతను తొలగించామని తిరిగి కంప చెట్లు పెరిగి పెద్దవి అయినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కార్పొరేషన్ చైర్మన్ లకు ఘన సన్మానం



**పాములపాడు అక్టోబర్ 15 (నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్-గురుమూర్తి గౌడ్ నీ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్-కె.వెంకటేశ్వర్లు యాదవ్, నియోజకవర్గం పరిశీలకుడు దేవల్ల.మురళి లను రాష్ట్ర గౌడ సంఘ నాయకులు %ఢ% టిడిపి బీసీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడు, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, నాయకులు మింగి.శ్రీనివాస గౌడ్, ఆగస్యల. విజయకుమార్, భాష్యం లక్ష గౌడు, యాసగోని.మహేష్ గౌడు, తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం చైర్మన్ గా గురుమూర్తి గౌడ్ ఎంపిక అయినందుకు ఆయనకు పాములపాడు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్, బిసి ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, మింజీ.శ్రీనివాసులు గౌడ్, అగస్యల విజయకుమార్ గౌడ్, భాష్యం లక్ష గౌడ్, యాసగోని.మహేష్ గౌడ్ తూడిచెర్ల నాగేంద్ర గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ లు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.



# సిఎస్ఐ నంద్యాల డయాసిస్ ఆరవ బిషప్‌గా రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు నియామకం

### కలసపాడు స్వగ్రామంలో ఘన స్వాగతం, ఊరేగింపుతో బిషప్ సంతోష్ దంపతులకు సన్మానం

**కలసపాడు, అక్టోబర్ 15 (నంది పత్రిక ):** మండల కేంద్రం కలసపాడు గ్రామానికి చెందిన రెవరెండ్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు సిఎస్ఐ నంద్యాల డయాసిస్‌కు ఆరవ బిషప్‌గా నియమితులయ్యారు. వైయస్సార్ కడప జిల్లా నుండి ఈ పీఠానికి ఎన్నికైన తొలి బిషప్‌గా సంతోష్ ప్రసన్నరావు చరిత్ర సృష్టించారు.బిషప్ సంతోష్, జాస్మిన్ బ్యూలా దంపతులు మరియు డయాసిస్ అధికారులు , రెవ. మేకల రాజేంద్ర, బైళ్ళ ప్రభుదాస్, రెవ. నందం ఐజక్, రెవ. బండి సామ్యూల్, మూరతోటి స్టీఫెన్, నాగదాసరి ప్రతాప్ , గురువారం ఉదయం 10 గంటలకు కలసపాడు చేరుకున్నారు.స్థానిక వైయస్సార్ సర్కిల్ నుండి పరిశుద్ధ పేతురు %--% పరిశుద్ధ పౌలు దేవాలయం వరకు, కమిటీ ఆధ్వర్యంలో కందుల రవి చెక్కభజన బృందం సహకారంతో ఊరేగింపుగా బిషప్ దంపతులు వెళ్లారు. గ్రామ ప్రజలు, చర్చి సభ్యులు, యువజన సంఘాలు పూలతో, చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. తరువాత దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం సన్మాన కార్యక్రమం జరిగింది. బిషప్ సంతోష్ తల్లిదండ్రులు కీ.శే. కామనూరి పురుషోత్తం, కీ.శే. పెద్దిటి పరిపూర?మ్మ ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. ఆరుగురు సంతానంలో ఐదుగురు కుమార్తెలు కాగా, సంతోష్ ఏకైక కుమారుడు. “దేవుని దయ, తల్లి ప్రార్థనలే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి,” అని బిషప్ సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ , నూతన బిషప్ సంతోష్ ప్రసన్నరావు నంద్యాల డయాసిస్ విశ్వాస సమాజానికి గొప్ప నాయకుడిగా, మార్గదర్శకుడిగా నిలుస్తారని అభినందించారు. ఆయన నాయకత్వంలో ప్రేమ, శాంతి, నమ్మకం, సేవ అనే విలువలను విశ్వాసులు ఆచరించాలని పిలుపునిచ్చారు.అలాగే చారిత్రాత్మకమైన 138 సంవత్సరాల పరిశుద్ధ పేతురు %--% పరిశుద్ధ పౌలు దేవాలయాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవ. మద్దెల ఆనంద్‌కుమార్, రెవ. సింగమల ఆశీస్ గాబ్రియల్, బత్తుల వినయ్ దాస్, పెద్దిటి సైమన్ సత్యబాబు, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, కారు



శకుంతలమ్మ, పబ్బతి ప్రసన్న కుమార్, నాగదాసరి రాహుల్, వరద మేరీ ప్రసన్న కుమారి, మేస సరళ సలోమి, కూరపాటి మేరమ్మ, సింగమల కీర్తికావేరి, పెట్లు వసంత రాజకుమారి, కారు జె. ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిలేని పేదల నిరాహార దీక్ష విరమణ



### అర్హుల జాబితా సిద్ధం చేస్తామని హామీ ఇచ్చిన కాశినాయన తహసిల్దార్

**శ్రీ అవధూత కాశినాయన, అక్టోబర్ 15 (నంది పత్రిక):** కాశినాయన మండల పరిధిలోని నాయనపల్లె, ఆకులనారాయణపల్లె, అక్కింగుండ్ల రెవెన్యూ గ్రామాల పరిధిలోని భూమిలేని పేద ప్రజల దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన వారి జాబితా సిద్ధం చేస్తామని మండల తహసిల్దార్ తెలిపారు.బుధవారం ఉదయం తహసిల్దార్ కార్యాలయం ఎదుట, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొంటున్న గ్రామాలు , సావిశెట్టిపల్లె, కొట్టాల, ఆకులనారాయణపల్లె, నాయనపల్లె, వరికుంట్ల తదితర గ్రామాల పేద ప్రజలు , భూమి కోసం నిరసన తెలియజేశారు.

వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. అక్కింగుండ్ల రెవెన్యూ పరిధిలోని భూములపై ప్రత్యేక తహసిల్దార్ విచారణ చేపట్టగా, త్వరలో ఆర్డీవో విచారణ కూడా నిర్వహించనున్నారని తెలిపారు. ఆకులనారాయణపల్లె పేదల విషయానికి వస్తే , సర్వే నంబర్ 2227 భూమి కొండపోరంబోకు భూమిగా ఆర్ఎస్ఆర్‌లో ఉందని, కాబట్టి ఆర్డీవో ట్రాన్సాక్షన్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసి, భూ పంపిణీ ప్రకటించిన వెంటనే అర్హులైన పేదలకు ఎకరా నర చొప్పున భూమి పంపిణీ చేస్తామని తహసిల్దార్ తెలిపారు.ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో 30 నుంచి 50 ఎకరాల చొప్పున ఆక్రమించి సాగుచేస్తున్న వారి మీద తహసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేసిన వెంటనే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల్లో పేదలు సాగు చేస్తున్న భూములను అడంగల్‌లో నమోదు చేయాలని, సాగు పారాలు ఇవ్వాలని, తాత్కాలికంగా అనుభదారుల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. భూ కబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయలేదని విమర్శించారు. రాజకీయ పలుకుబడి కలిగిన వారు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగుచేస్తున్న వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అన్వేష, జిల్లా కమిటీ సభ్యులు వెంబడి పోలయ్య, వీరయ్య, మండల అధ్యక్షులు వరికుంట్ల బాబు, రాజశేఖర్, దాస్, కిరణ్, బాలుడు తదితరులు పాల్గొన్నారు. రిలే దీక్షలో వరికుంట్ల, ఆకులనారాయణపల్లె, సావిశెట్టిపల్లె, కేఎన్ కొట్టాల, ఇటుకలపాడు, మిద్దెల, నాయనపల్లె గ్రామాల నుంచి వందలాది మహిళలు పాల్గొన్నారు.

## విశాఖలో గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఎ పి అభివృద్ధికి గేమ్ చేంజర్ :

### -ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ




**మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 15:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థ రాకతో రాష్ట్రం ప్రపంచంలో సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతిపెద్ద ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామం. ఈ ప్రాజెక్ట్‌తో రాష్ట్రానికి విస్తృతమైన పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వస్తాయి,అని పేర్కొన్నారు. అలాగే యువత ఉపాధి, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. వారిద్దరి కృషితోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయి, అని అన్నారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ సంస్థ స్థాపన తర్వాత ఆ నగరం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో, అలానే గూగుల్ సంస్థ విశాఖపట్నంలోకి రావడంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గేమ్‌చేంజర్‌గా మారుతుంది అని లక్ష్మీనారాయణ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా డేటా సెంటర్‌లు, సాంకేతిక మౌలిక వసతుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 15 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐని ఆంధ్రప్రదేశ్ సాధించడం గర్వకారణమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశగా మారుతుందని చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు.

## శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం 3 లక్షల 90 వేలు ఈవో సాయి జయచంద్ర రెడ్డి.



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని నంద్యాల ఒంగోలు జాతీయ అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఉప ఆలయాలహుండీని బుధవారం ఆలయ అధికారుల సమక్షంలో లెక్కింపు చేయగా సుమారు మూడు లక్షల 90 వేల రూపాయలు నాలుగు నెలల వ్యవధిలో ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ నంద్యాల లీలా పరమేశ్వరి దేవి సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో లెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి మహాదేవపురం, గున్నంపాడు పెద్దలు మరియు ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ శర్మ,, రంగనాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## పెసరవాయి గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

### వీధి లైట్లు లేక...అంధకారంలో ఎస్సీ కాలనీ మరియు బీసీ కాలనీ వాసులు

**నంది పత్రిక గడివేముల** గడివేముల మండలంలోని పెసర వాయి గ్రామంలో ఎస్సీ కాలనీ మరియు బీసీ కాలనీలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని అలాగే ఉన్న వీధి లైట్లు వెలగడం లేదని ఈ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతూ మాట్లాడుతూ... పెసరవాయి గ్రామంలో చాలా వరకు వీధి లైట్లు వెలగకపోవడం ఎస్సీ కాలనిలో వీధి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విషపురుగుల సంచారం అధికంగా ఉంటుంది రాత్రి పూట ఇళ్లలోనుంచి బయటకు రాలేకపోతున్నారని. ఎవరికి ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ తిరుగుతున్నారు ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండంతో పాటు, పగ లు ఎండి వేడిమి కూడా అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువ వస్తున్నాయి ఏదైనా ప్రమాదం జరిగితే మాకు ఎవరు దిక్కు అని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, స్పందించండి ఎస్సీ కాలనీ, బీ.సీ ,కాలనిలో వీధి లైట్ల సమస్య పరిష్కరించాలని



## కొల్లపురదమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్.యం తిప్పేస్వామి



**మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 15:** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కుంభర నాగేపల్లి గ్రామంలో శ్రీ కొల్లపురదమ్మ దేవి జాతర మహోత్సవం సందర్భంగా కుంభరనాగే పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నాగభూషణం (వడ్డెగెరప్ప) వారి ఆహ్వానం మేరకు బోజన విందుకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మోపురుగుండు తిప్పేస్వామి మరియు జడ్పిటిసి భూతరాజు, సర్పంచ్ తలకేర రంగస్వామి, చిగతురిపి హనుమంతరాయప్ప, రాలపల్లి లక్ష్మీనారాయణ, జే సి ఎస్ కన్వీనర్ కొంకల్లు శివకుమార్, మాజీ సింగల్ విండో చంద్రశేఖర్, ఎస్సీ సెల్అధ్యక్షులు రమేష్, తిమ్మలపూర్ రాయుడు, మందపల్లి రాయుడు, రఘు, నయాజ్, హరీష్, కురబరపల్లి నాగేంద్ర, తలకేర కరియప్ప మరియు ముఖ్య

## పైప్ లైన్ సమస్యతో ఎదుర్కొంటున్న బీసీ కాలనీ వాసులు

**నంది పత్రిక గడివేముల** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పెసర వాయి గ్రామంలో ని బీసీ కాలనీలో మంచినీరు పైప్ లైన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామ పంచాయతీ సెక్రెటరీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు అని బిసి కాలనీవాసులు వాపోతున్నారు గతిలేక వారి సొంత ఖర్చుతో చిన్న పైపు తో నీటిని పట్టుకొని కాలం గడుపుతున్న బీసీ కాలనీవాసులు ఇప్పుడన్నా అధికారులు మా సమస్యను పరిష్కరించాలని కోరారు



# రాయల్టీ ఫీజులు అధికంగా వసూలు చేయడం సరైనది కాదు.





**-రాయల్టీ అధికారులతో చర్చలు విఫలం - అసంతృప్తితో ఫ్యాక్టరీ, ట్రాక్టర్ యజమానులు.**

**- చర్చలకు ఆహ్వానించి సరైన సమాధానము చెప్పకుండా వాయిదా వేయడం సరైంది కాదు**

**-సిఐటియు నాయకులు, బి రామాంజనేయులు, వేణుగోపాల్.**

**బేతంచెర్ల అక్టోబర్ 15 ( నందిపత్రిక ).** నాపరాయి మరియు కలర్ స్టోన్స్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్న ట్రాక్టర్లకు మరియు లారీలకు రాయల్టీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడం సరైనది కాదని ఫ్యాక్టరీ యజమానులు ట్రాక్టర్స్ యజమానులు అన్నారు. స్థానిక బేతంచెర్ల మండల కేంద్రంలోని అమ్మవారి శాలలో పాలిష్ ఫ్యాక్టరీస్ మరియు ట్రాక్టర్స్ యజమానుల సంఘం గౌరవ అధ్యక్షులు గౌరి హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో రాయల్టీ అధికారులకు ట్రాక్టర్స్ ఫ్యాక్టరీల యజమానులకు సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఫ్యాక్టరీస్ ట్రాక్టర్స్ యజమానులు మాట్లాడుతూ రాయల్టీని ప్రవేట్ పరం చేయడం వల్ల చిన్న తరహా పరిశ్రమలు మరియు వాహనాలను నడుపుకుంటున్న మాపై, ఫీజులను అధికంగా వసూలు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. ఫీజులు వసూలు చేసుకుంటూ, సరైన సమయానికి రాయల్టీలను ఇవ్వకపోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఫ్యాక్టరీస్ ,ట్రాక్టర్స్ యజమానులు వాటిపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా, వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని, ఉన్నఫలంగా అధిక ఫీజులు వసూలు చేసి రాయల్టీలను బందు చేయడం వలన, కార్మికుల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని వారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాయల్టీలు ఒక బేతంచెర్ల మండలంలోనే వసూలు చేయడం ఎంతవరకు సమంజసం అని సిఐటియు నాయకులు అసంత ృప్తి వ్యక్తం చేశారు. గతంలో నాపరాయి వడకలు (ఇల్లు కట్టుకోవడానికి ఉపయోగించే వేస్ట్ రాయి) రాయల్టీలు లేకుండా సరఫర అయ్యేది. ఒక ట్రాక్టర్ 1వెయ్యి నుండి 16వందల రూపాయల వరకు ట్రాక్తర్స్ యజమానులు వెస్ట్ రాయిని అమ్ముకునేవారు. ప్రస్తుతం ఒక టన్నుకు 220 రూపాయలకు పైగా రాయల్టీ ఫీజు వసూలు చేయడం వలన సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి రాయి కొనలేని పరిస్థితి ఉండడం వలన వడకలు ట్రాన్స్ పర్ చేసే ట్రాక్టర్ ఓనర్లు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే బనగానపల్లె మండలం గోవిందిన్నె రామక ృషా?పురం, పలుకూరు,రామతీర్థం, మీరాపురం, గ్రామాల నుండి బేతంచర్లకు ట్రాక్టర్లతో నాపరాయి మరియు కలర్ రాళ్లు ట్రాన్స్పోర్ట్ ఫ్యాక్టరీ యజమానులు ఆ రాయిని దిగుమతి చేసుకొని తాను జీవిస్తూ కార్మికులకు ఉపాధి కల్పించే పరిస్థితి ఉండేది. ఫలితంగా వేల మంది కార్మికులు కుటుంబాలను పోషించుకునేవారు. ఈ రాయల్టీ ఫీజులను ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు అప్పగించడం వలన రాయల్టీఫారమ్స్ ట్రాక్టర్ ఫ్యాక్టరీ యజమానులకు ఇవ్వకుండా, నిలిపివేయడంతో దాదాపు వేల కుటుంబాలు రోడ్డుపాలయ్యే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చర్చలకు వచ్చిన రాయల్టీ అధికారి సుభాష్, ఫ్యాక్టరీ ట్రాక్టర్ యజమానులకు వారి కోరికలు నెరవేర్చడానికి,ఉన్నత అధికారులతో చర్చించి మాట్లాడానికి కొంత సమయం పడుతుంది. కనుక నాలుగైదు రోజులు సమయం కావాలి అని స్వఛమైన హామీ ఇవ్వకుండా వాయిదా వేయడం పట్ల, అందరూ తీవ్ర అసంత ృప్తిని వ్యక్తం చేశారు. రాయల్టీ అధికారులు సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించకపోతే కార్మికులు ప్రజలను కలుపుకొని తీవ్రమైన నిరసన చేయవలసి వస్తుందని వారన్నారు. ఈ సమావేశంలో మైనింగ్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు మారుతి శర్మ, ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులు గుండా గోపాల్, నాగేశ్వర్ రెడ్డి, సిఐటియు నాయకులు రామాంజనేయులు, ఎస్కే భాష, రషీద్, ఫ్యాక్టరీ యజమానులు, ఆళ్లగడ్డ ప్రసాద్, శాంతి మార్బుల్స్ మురళి, ట్రాక్టర్ యజమానులు తిరుమలేశ్వర్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర్లు, మహేష్, గోపి, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, నూర్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు జయప్రదం చేయండి

**-కాశినాయన మండలం కార్యదర్శి జీ.వీ. చంద్రశేఖర ఆచారి**




**శ్రీ అవధూత కాశినాయన, అక్టోబర్ 15 (నంది పత్రిక)** జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని ఆ సంస్థ మండల కార్యదర్శి జీ.వి .చంద్రశేఖర్ ఆచారి పిలుపునిచ్చారు. బుధవారం నరసాపురం మోడల్ స్కూల్ నందు కళాశాల ప్రిన్సిపల్ సౌజన్య మేడం ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సంద రరేగా జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి జి.వి. చంద్రశేఖర ఆచారి మాట్లాడుతూ జేవీవీ ఆధ్వర్యంలో అక్టోబర్ బర్ 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ 1న మండల స్థాయిలో, నవంబర్ 23న జిల్లాస్థాయిలో పరీక్షలు ఉంటాయన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులందరూ ఈ పరీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం బాలిరెడ్డి, చంద్ర, జానకి దేవి, సుస్మిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టాల పంపిణీ స్థలాన్ని పరిశీలించిన టిడిపి నాయకులు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 15(నంది పత్రిక):** నందవరం మండల పరిధిలోని పేట గ్రామంలో పేదలకు పట్టాల పంపిణీ కొరకు ఎమ్మెల్యే బివిజయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఖాసీం వలి,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్,గ్రామ నాయకులు ఉదయ్ కుమార్ గౌడ్,శివన్న ల ఆధ్వర్యంలో 10 ఎకరాల స్థలంలో జేసిబితో ముళ్ల కంపును తొలగించి భూమి చదును చేయుట కొరకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ అధికారం లోపట్టాలు పంపిణీ కి స్థలం సేకరిస్తే గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మళ్ళీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ఇస్తుందని అందులో భాగంగా పేట గ్రామంలో పట్టాలు పంపిణీ కి శ్రీకారం చుట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముస్తాబైన ఎన్ హెచ్ 340 సి రుద్రవరం టోల్ ప్లాజా.

**నేషనల్ హైవే 340సి పనులను పరిశీలించిన ఎన్ హెచ్ ఏఐ అధికారులు-:**







**పాములపాడు అక్టోబర్ 15 (నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామం దగ్గర నేషనల్ హైవే 340 సి రహదారిపై అధికారుల ఆధ్వర్యంలో పి ఎస్ కే కంపెనీ వారు నిర్మించిన టోల్ ప్లాజా అన్ని హంగులతో ప్రారంభానికి ముస్తాబు అయింది. నన్నూరు దగ్గర ఈ జాతీయ రహదారి 340 సి ఏర్పాట్లను పరిశీలించడానికి ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు- న్యూఢిల్లీ నుండి వచ్చిన ఏపీసిజిఎం- వరుణ్ అగర్వాల్, విజయవాడ నుండి వచ్చిన ఏపీజిఎం- ఆర్.కె.సింగ్, పిఎస్కే వైస్ ప్రెసిడెంట్- రాజేంద్రప్రసాద్ లకు పి ఎస్ కె కంపెనీ సీఈవో- పుట్టా.ప్రసాద్, నేషనల్ హైవే పిడి-పద్మ, లు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి, ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ జాతీయ రహదారి 340 సి మీద నిర్మించిన రుద్రవరం టోల్ ప్లాజా ను పీఎం- నరేంద్ర మోడీ, సీఎం- చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి- పవన్ కళ్యాణ్ సహకారంతో నేడు నేషనల్ హైవే అధికారులు ప్రారంభం చేస్తారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారి టి.ఎల్- శ్రీనివాస్, పిఎస్కె కంపెనీ పీఎం- చంద్రమౌళి, తదితర నేషనల్ హైవే అధికారులు, పి ఎస్ కే కంపెనీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## పకడ్బందీగా రీ సర్వే చేయండి

**స్టేట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అధికారి.**



**సిరివెళ్ల(నంది పత్రిక)** శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల,వెంకటాపురం గ్రామాలలో జరుగుతున్నటువంటి రీ సర్వే పనులను రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సర్వే అధికారి శ్రీనివాసరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఇటీవల ఎర్రగుంట్ల గ్రామ పరిధిలో భూ రీసర్వే పనులు ప్రారంభించగా పలు గ్రామాలలో సమస్యలు తలెత్తాయని సమస్యలు పునరావ ృతం కాకుండా రైతన్నల సమక్షంలో సర్వే హద్దులు చూపించాలని సర్వేనెంబర్ ల యొక్క బౌండరీలను పకడ్బందీగా నిర్వహించి భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా నేడు చేస్తున్న రీ సర్వేలోనే తగిన జాగ్రత్త వహించాలని రీసర్వే టీం లకు సూచించారు. ఎఫ్ఎంబి మరియు రెవెన్యూ రికార్డుల ఆధారంగా రైతుల యొక్క భూములకు ఎల్ పి నెంబర్లు కేటాయించాలన్నారు. రీ సర్వేలో దేవాదాయ భూములు ప్రభుత్వ పోరంబోకు వాగు పోరంబోకు రాస్తా పోరంబోకు భూములను గుర్తించి భూముల యొక్క స్వభావాలను నమోదు చేయాలన్నారు. విలేజ్ సర్వేయర్లకు భూరీసర్వే గురించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి నీలకంఠ, మండల సర్వేయర్ చిన్న మల్లయ్య, రైతులు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి:బిజెపి నాయకులు గురురాజు దేశాయ్



**ఎమ్మిగనూరు అక్టోబర్15,(నంది పత్రిక)** కర్నూలులో ఈనెల 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభను విజయవంతం చేయాలని భాజపా ఆత్మ నిర్భర భారత్ జిల్లా కో-కన్వీనర్ దేశాయ్ గురురాజారావు సూచించారు.బుధవారం నందవరం భాజపా పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి ఆర్థికంగా బలాన్నిచ్చి జీఎస్టీ సంస్కరణలు మోదీ ఆలోచనలకు ప్రతిబింభం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు చేసిన తర్వాత నరేంద్ర మోడీ మొట్టమొదటిసారి దేశంలోనే మన కర్నూల్ లో జీఎస్టి పై మొట్టమొదటి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం కర్నూలు జిల్లా వాసుల అద ృష్టమని అన్నారు.ప్రజలపై భారాన్ని తగ్గించే దిశగా జీఎస్టీ సవరణలు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర అభివ ృద్ధి దిశగా కేంద్రం సహకారం కొనసాగిస్తుందన్నారు.మోదీ చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు.నందవరం మండలం నుంచి 5వేలు మంది వెళ్తున్నట్లు తెలియజేశారు.ఈ సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

## ఈనెల 16వ తేదీన నిర్వహిం చనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ సభను విజయ వంతం చేద్దాం.

**సిరివెళ్ల టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య.**



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఈనెల 16వ తేదీ నిర్వహించ నున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు సమీపంలోనున్న టోల్ ప్లాజా దగ్గర ఉన్నటు వంటి రాగ మయూరి వెంచర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ ను విజయ వంతం చేయాలని టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకట సుబ్బయ్య అన్నారు. ఈ సందరరేగా సిరివెళ్ల టిడిపి కార్యాలయం నందు బుధవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ భారీ జన సమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సిరివెళ్ల టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకటసుబ్బయ్య కోరారు.

## చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు.

**ఎస్ బేబీ. మున్సిపల్ కమిషనర్.**




**నందికొట్కూరు అక్టోబర్ 15( నంది పత్రిక)** చిన్నారుల నుంచి మొదలుకొని ప్రతి వ్యక్తి రోజు దిన కార్యక్రమాలలో చేతులను శుభ్రం చేసుకోవడం వల్ల వ్యాధులు దరి చేరవని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చునని ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ సూచించారు. బుధవారం పట్టణంలోని స్థానిక బిసి బాలుర వసతి గ ృహంలో డెటాల్ బనేగా స్వస్థ ఇండియా క్యాంపెయిన్, డేటా స్కూల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం, రికిట్ మరియు ఎస్ ఏ ఆర్ డి ఎస్ అమలు ప్రక్రియలో భాగంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం కార్యక్రమాన్ని హాస్టల్ వార్డెన్ మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ హాజరయ్యారు. ముందుగా పట్టణంలో ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవ ర్యాలీని చేపట్టి చేతుల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం హాస్టల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రతిరోజు కార్యక్రమాలలో చేతుల పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలన్నారు. చేతులు పరిశుభ్రంగా లేకపోతే అనేక వ్యాధులకు వ్యక్తి గురవుతాడని, చేతులు కడుక్కోవడం విధిగా అలవాటు చేసుకోవాలన్నారు. చేతులను పరిశు భ్రంగా ఉంచుకునే ఏడు దశల పద్ధతులను ప్రత్యక్ష ప్రదర్శనలతో ఇంట్రాక్టివ్ సెషన్ ల ద్వారా విద్యార్థులకు నేర్పించారు. విద్యార్థులచే నేను మార్పు అనే సంకల్పం వ్యక్తం చేసి సమాజంలో పరిశుభ్రత అవగాహన పెంచడంలో బాధ్యతను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఎస్ ఏ ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో డెటాల్ బనేగా స్వస్థ ఇండియా క్యాంపియన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ పర్యటన ను విజయవంతం చేద్దాం



**ఎమ్మిగనూరు అక్టోబర్ 15,(నంది పత్రిక)** సూపర్ జీఎస్టీ సూపర్ సక్సెస్ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ జిల్లా కు వస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొదుపు మహిళలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్ పిలుపునిచ్చారు.బుధవారం నందవరం మండలం ముగతి గ్రామంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ వలన పేద,మధ్య తరగతి ప్రజలకు అధిక లబ్ధి చేకూరుతుందని కేంద్రం ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు ఉపయోగకరంగానే ఉంటుందని సూపర్ జీఎస్టీ ని సూపర్ సక్సెస్ చేసి చరిత్రలో నిలిచేలా భారీ ఎత్తున ప్రజలు పాల్గొని మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కొల్లాపూరదమ్మ జాతరలో పాల్గొన్న వైకాపా శ్రేణులు



**మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 15:** మడకశిర నియోజకవర్గం గుడిబండ మండల పరిధిలోని కేఎన్ పల్లి గ్రామ దేవత జాతరలో పాల్గొన్న మడకశిర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, డైనమిక్ లీడర్ జిబి శివకుమార్, అలానే గుడిబండ మేజర్ పంచాయతీ జీబి కరుణాకర్ గౌడ్, వైకాపా గుడిబండ మండల కన్వీనర్ డిఎల్ ఎంజార్ గౌడ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కుంభర నాగెపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నాగభూషణ్ ఇంటికి వెళ్లడం జరిగినది. అనంతరం వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సత్యనారాయణ ఇంటికి వెళ్లి అతిథి మర్యాద స్వీకరించారు. అలానే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఇంటికి కార్యకర్తల పిలుపు మేరకు కే ఎన్ పల్లి గ్రామ దేవత జాతరలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ అరికట్టాలి - ప్రజాస్వామ్యం కాపాడాలి!

### - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా

**ప్రొద్దుటూరు అక్టోబర్ 15 నంది పత్రిక** ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ అవగాహన యాత్ర ఘనవిజయం ప్రొద్దుటూరు, అక్టోబర్ 15, 2025:ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ఓటు దొంగ %--% గద్దె దిగు" అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గత నెల రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా నేతృత్వంలో నియోజకవర్గం వ్యాప్తిగా చేరి ఓటు హక్కుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.

**ఓటర్ల హక్కుల కోసం ఇంటింటి ప్రచారం** మునిసిపాలిటీ వార్డుల్లో, బొజ్జావారిపల్లె, గోపవరం, శ్రీనివాస్ నగర్, భగత్‌సింగ్ కాలనీ, పెన్నా నగర్, కొత్తపల్లి పంచాయతీకి చెందిన అమృత నగర్ ప్రాంతాల్లో ఓటు చోరీలను అరికట్టే సంతకాల సేకరణ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.

**ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ** "ఓటు హక్కు దేశ భవిష్యత్తును నిర?యిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఓటు చోరీలు దేశానికి ప్రమాదం. రాజ్యాంగ పరిరక్షణ అంటే ప్రజల హక్కులను కాపాడటమే" అని స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీ, షర్మిలారెడ్డి పిలుపు మేరకు ఉద్యమం** రాహుల్ గాంధీ, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు."ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ" అనే నినాదంతో కార్యకర్తలు ప్రజల్లోకి చేరి అవగాహన కల్పించారు.

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై సంతకాలు సేకరించి కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ద్వారా ఏపీ సీసీకి పంపడం జరిగింది. ఇప్పటివరకు 12,345 సంతకాలు సేకరించారు.

**ప్రజల స్పందన ఆనందకరం ఇర్ఫాన్ భాష** గ్రామాల్లో, పట్టణంలో ఇరాన్ బాషా పర్యటించగా ప్రజలు ఘన స్వాగతం పలికారు.స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఇరాన్ బాషాకు వివరించగా, ఆయన వాటిని పార్టీ స్థాయిలో తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. ప్రతి సభలో ప్రజాస్వామ్య విలువలను, ఓటు హక్కు ప్రాధాన్యాన్ని స్పష్టంగా వివరించారు. ప్రజల స్వరం అణచివేస్తున్న పాలనపై ఇరాన్ భాష ఆవేదన ఇది ప్రజల స్వరం వినిపించని పాలన. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలు కేంద్ర నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నాయని ఇరాన్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవితం భారమైందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గళం వినిపించకపోవడం ఆందోళనకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ధ్యేయం %--% ప్రజాస్వామ్య పరిరక్షణ భగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని ఇరాన్ బాషా పేర్కొన్నారు."ఓటు దొంగ %--% గద్దె దిగు" ఉద్యమం ప్రజల్లో చైతన్యం కలిగించడమే కాకుండా ప్రజాస్వామ్య బలపరిచే దిశగా ఒక బలమైన అడుగని ఆయన పేర్కొన్నారు. "ప్రజాస్వామ్య పరిరక్షణే దేశ రక్షణ" అనే నినాదంతో ప్రొద్దుటూరులో కాంగ్రెస్ పార్టీ ఇరాన్ బాషా నేతృత్వంలో సాగిన అవగాహన యాత్ర ప్రజల్లో విశేష స్పందన లభించింది



## కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




**చిత్తూరు జిల్లా బ్యూరో,( నంది పత్రిక) కుప్పం, అక్టోబర్ 15:** కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో మిసైల్ మాన్, భారత మాజీ రాష్ట్రపతి, ప్రజల ప్రియ నాయకుడు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని కళాశాల చైర్మన్ డాక్టర్ బి.సి నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ నాగరాజ్ మాట్లాడుతూ...విద్యార్థులు డా. కలాం జీవితంను ఆదర్శవంతంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శాస్త్రవేత్తలుగా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి.సి. నాగరాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. భాస్కరన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. మాధవన్, గంగాధర్, వివిధ విభాగాల విభాగాధిపతులు, పి ఆర్వో ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విధ్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవ వనరుల ఉత్పత్తి కేంద్రం ప్రారంభించిన అధికారులు





### ప్రతి రైతు,పకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి అన్న వ్యవసాయ శాఖ అధికారులు

**ముద్దనూరు అక్టోబర్ 15 నంది పత్రిక** ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె రెవెన్యూ పరిధిలో రైతు మునగల ద్వారకనాథ్ రెడ్డి పొలంలో జీవ వనరుల ఉత్పత్తి కేంద్రం యూనిట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి, యమ్ ఏ ఓ మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మరియు టిడిపి మండల ఇంచార్జ్ నాయకుడు చింతా శివరామిరెడ్డి గారు పాలోన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గ చూపాలి అన్నారు.అలాగే రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం పైన మక్కువ చూపాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం పకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపుతోంది అన్నారు.అలాగే ప్రతీ రైతు తన కున్న పొలంలో కొద్దీ విస్తీర?ంలో సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వము పకృతి వ్యవసాయము చేసే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుంది అన్నారు.ఇందులో భాగంగానే రైతు ద్వారక నాథ్ రెడ్డి పోలంలో జీవ వనరుల ఉత్పత్తి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించారు అన్నారు.భవిష్యత్తులో ఎంతో మందికి మేలు జరుగుతుంది అన్నారు.ఈ యూనిట్ లో తయారు చేసే కషాయాలు,ఉత్పత్తులు డివిజన్ పరిధిలోని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపియం వసంత కుమారి మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయమ చేయాలి అని తెలిపారు. మండలంలో ప్రథమంగా జీవ వనరుల కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతా శివరామి రెడ్డి మాట్లాడుతూ రైతులు పకృతి వ్యవసాయ పద్దతులను అనుసరించి పంటలు సాగు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ విభాగం యమ్ టి ఆర్.రామ సుధ,యమ్.టి.సుబ్బరాయుడు, ఆత్మ బిటియం రవి కుమార్ రెడ్డి,రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## కుష్టు రోగులకు నూతన వస్త్రాలు పంపిణీ



**కర్నూలు. అక్టోబర్ 15. (నంది పత్రిక ):** నంద్యాల భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యం లో దేవరగుట్టు మాబుబాష జన్మదినం సందర్భంగా కర్నూలు ఆదర్శ నగర్ లో నివసిస్తున్న కుష్టు రోగులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబుబాష , మా అమ్మ దనాల మనోరమ్మ ఆర్థిక సహాయం తో నిర్వహించడం జరిగింది .భాను సొసైటీ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమం చేయడం చాల సంతోషం గా ఉంది భగవంతుడు స్నేహితుడు జన్మదినం సందర్భంగా మంచి ఆరోగ్యం, ఆయుష్ ఇవ్వాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా " మునీర్ అహ్మద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు దనాల సుమ, సత్యనపల్లి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నరు.



## హ్యాపీ కిడ్స్ పాఠశాలల బ్రాంచ్ ల పేరుతో గుర్తింపు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ విద్యాశాఖ అధికారులు తీరుకు నిరసనగా తల్లిదండ్రులకు కరపత్రాలు పంపిణీ

**కడప బ్యూరో ఆగస్టు 15 నంది పత్రిక** కడప నగరం ,మాధవరం హ్యాపీ కిడ్స్ పాఠశాల యాజమాన్యం అనిల్ కుమార్ రెడ్డి కేవలం రెండు బ్రాంచ్ లు నెలకొల్పి మరో 7 పాఠశాలలు నడుపుతున్నారని స్వయాన పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఇంతవరకు విచారణ చేపట్టలేదని ఆర్జెడి శామ్యూల్ వైఖరికి నిరసనగా బుధవారం గుర్తింపు లేకుండా కొనసాగుతున్న కడప నగరంలోని బ్రాంచుల పేరుతో హ్యాపీ కిడ్స్ పాఠశాలలకు వెళ్లి వారి తల్లిదండ్రులకు విద్యార్థి యువజన ప్రజా సంఘ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి హ్యాపీ కిడ్స్ యాజమాన్యం కేవలం రెండు పాఠశాలల అనుమతి తీసుకొని మరో ఏడు పాఠశాలలో అనుమతులు లేకుండా పాఠశాల విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా సీబీఎస్సీ సిలబస్ అనుమతులు లేకపోయినప్పటికీవిద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు.గుర్తింపు లేకుండా కొనసాగేనందుకు, ఈ విధ్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి శామ్యూల్, డిప్యూటీఈవో రాజగోపాల్ రెడ్డి, ఏడికి విజయ్ కుమార్, సూపర్డెంట్ బాబు నాయక్ కు ప్రతిరోజు 10,000 రూపాయలు డబ్బులు ఇస్తున్నట్లు స్వయంగా పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి బహిరంగంగా చెబుతున్నారన్నారు. విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న పేద బడుగు బలహీన వర్గాలను బ్రాంచ్ల పేరుతో మోసం చేస్తూ ఉంటే ఆర్జెడి కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత మూడు రోజుల కిందట ఆందోళన చేసిన ఇంతవరకు ఆర్జెడి శామ్యూల్ విచారణ వెనక ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కావున స్పందించి బ్రాంచ్లు గుర్తింపు లేకుండా కొనసాగుతున్న హ్యాపీ కిడ్స్ యాజమాన్యాన్ని చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే మరిన్నీ ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, ఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు యాదవ్, ఆర్ఎం పిఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ .యన్ .రాజా, ఎఐబిఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి బి. జగన్ నాయక్, ఎం.ఆర్.పి.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు , ఎన్ఎస్ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతినగర్ లో ఎన్ఎస్ఎస్ మూడో రోజు కార్యక్రమాలు




**యర్రగుంట్ల, అక్టోబర్ 15 నంది పత్రిక** ఎర్రగుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్%--××% ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమాలు "స్వఛ భారత్ %--% స్వఛ గ్రామం" అనే నినాదంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కనపర్తి త్రివిక్రమరెడ్డి గారు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండి సమాజాన్ని శుభ్రంగా ఉంచడం తమ బాధ్యతగా భావించాలన్నారు. తదుపరి ప్రేరణాత్మక ప్రసంగాలు సహా జాతీయ సేవా పథక కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ , సంటెప్ప, ఏకో నారాయణ, నరహరి మొదలగు అధ్యాపకులు చేశారు. వీరు విద్యార్థులలో సేవా భావం, సామాజిక బాధ్యత, పరిశుభ్రత పట్ల అవగాహన పెంపొందించడంపై దృష్టి సారించారు. ఆ తరువాత ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు శాంతినగర్ కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రజలతో వ్యక్తిగతంగా మాట్లాడి, వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "స్వఛ భారత్ %--% హరిత భారత్" నినాదాలతో వాలంటీర్లు ర్యాలీ కూడా నిర్వహించారు.వాలంటీర్లకు తినుబండారాలు మరియు భోజనం నిర్దిష్ట సమయాలకు అందించబడ్డాయి. మొత్తం కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ వి. నాగమహేశ్వరరెడ్డి గారి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయ్యింది.




# కొలను భారతి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తాం



### -రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి

**కొత్తపల్లి - నంది పత్రిక** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తుంది కొలను భారతి ఆలయ అభివృద్ధికి తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని రాష్ట్ర గౌడ వెలేఫేర్ అండ్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. బుధవారం కొత్తపల్లి మండలంలోని శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతి క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో పలు విశేష పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఏకైక క్షేత్రం కొలను భారతీ ఆలయం. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో శ్రీశైలం దేవస్థానానికి కలపడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో ఆలయం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఇలాంటి ఎంతో ప్రశస్తమైన పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం నా అదృష్టం అన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రధాని పర్యటనపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో ప్రధాని పర్యటనను అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రధాని పర్యటనకు వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు ఫోన్ నెంబరు తప్పనిసరిగా మీకు కేటాయించిన అబ్జర్వర్, గ్రామ నాయకునికి ఇవ్వాలి అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రధాని పర్యటన విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ దేవుళ్ళ మురళి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్ల యాదవ్, టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నరపురెడ్డి నాగం పల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వర యాదవ్ కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్, జువాజి చంద్రశేఖర్ గౌడ్, జయ గౌడ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ గోడ పత్రికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్







**అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 15, నంది పత్రిక జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ భాగంగా విస్తృత కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల వృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమానంగా ముందుకు సాగాలని ఇందులో భాగంగా జిల్లా పరిధిలో పరిశ్రమల ఆధునికీకరణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల అభివృద్ధి మరియు శుభ్రత కార్యక్రమాలను ప్రోత్సహించే దిశగా ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్ ను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల మౌలిక సదుపాయాల ఆధునీకరణ, స్థిరమైన

అభివృద్ధి చర్యలు, పరిశ్రమలు %ు% పెట్టుబడుల ప్రోత్సాహ కార్యక్రమాలు, శుభ్రత %ు% పారిశుధ్య డ్రైవ్, మొక్కల నాటే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన పారిశ్రామిక వాడలు స్థాపన, పెట్టుబడిదారుల సహకారం ద్వారా పరిశ్రమల వృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంలో ఏపీఐఐసీ విజయవాడ జోనల్ మేనేజర్, ఐలా సిబ్బంది, ఇండస్ట్రియల్ పార్క్ ఎంటర్‌ప్రైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత లక్ష్యాల కోసం కలలు కనండి... సాధన చేయండి






**ఉన్నత శిఖరాలు అధిరోహించండి. బాలికలు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించినప్పుడే కుటుంబం, సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. జిల్లా కలెక్టర్ నంది పత్రిక చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్15 నంది పత్రిక

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భీమవరం తిరుమల కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. చదువుకునే దశలో బాలికలు పౌష్టికాహారం తీసుకొని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. యుక్త వయసులో వచ్చే శారీరక మానసిక మార్పుల వల్ల కలిగే ఆకర్షణలకు లోబడకూడదన్నారు. జిల్లాలో పాఠశాలలలో చదివే బాలికల ఉత్తీర?త శాతం బాలుర కంటే ముందు ఉందన్నారు. నేటి యువత సోషల్ మీడియాకు బానిస అవుతున్నారని, దానివల్ల చదువుపై ఏకాగ్రత తగ్గి చదువులో వెనుకబడుతున్నారన్నారు. అందువల్ల సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మహిళలు విద్యావంతులై ఉద్యోగాలలో స్థిరపడి తమ కాళ్లపై తాము నిలబడే విధంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. నేడు మహిళలు ప్రధానమంత్రులుగా, ముఖ్యమంత్రిగా, మినిస్టర్లుగా, అంతరిక్ష పరిశోధకులుగా, ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజనీర్లు, పైలెట్లు, స్పోర్ట్స్ మరియు రక్షణ రంగంలోని వివిధ హోదాలలో మంచి ఉన్నత స్థానాలను అధిరోహించడం శుభ పరిణామం అన్నారు. అన్ని దేశాలలో కంటే భారతదేశం లోనే ప్రభుత్వాలు వివిధ రంగాలలో మహిళలకు ఎక్కువ అవకాశాలను కలుగచేస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో మహిళలు పురుషులకంటే ముందు ఉండాలన్నారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉద్యోగాలలో స్థిరపడి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం మహిళల విద్య కోసం కోట్లాది రూపాయల వెచ్చించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు. కాళ్ల మండలం మాలవాని తిప్ప జడ్పీ హైస్కూల్ తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని చిరంజీవి పి.రమాదేవి బాలికల వివక్షత, రక్షణ, చూపించాల్సిన చొరవ తదితర అంశాలపై అనర్గళంగా మాట్లాడడం అబ్బురపరిచింది. విద్యార్థిని ప్రసంగానికి ముద్దులైన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దగ్గరకు తీసుకుని భుజం తట్టి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరు రమాదేవి ప్రసంగంలోని అంశాల నుండి సూర్తి పొందాలని సూచించారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలికలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.శ్రీలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఏపీసి పి.శ్యాంసుందర్, డిఎంహెచ్ఓ జి.గీతాబాయి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి ఆర్.రాజేష్, డిఐఈఓ జి.ప్రభాకర్ రావు, తిరుమల కళాశాల డైరెక్టర్లు పి.శ్రీనివాస వర్మ, ఎస్.సాయి రాజు, కళాశాల అధ్యాపకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## సహచర మంత్రులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం



**– కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు జోరుగా**

కర్నూలు చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 నంది పత్రిక ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటన సందర్భంగా జరుగుతున్న “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్” భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి, అలాగే కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అత్యంత శ్రద్ధగా, సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు ఒకే బృందంలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ నుండి సభా ప్రాంగణం వరకు అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలన్నారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సభ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను ప్రజల ముందుంచే వేదిక. ప్రధానమంత్రి గారు ప్రజలతో నేరుగా మమేకమవుతారు. అందువల్ల ఈ సభను చారిత్రాత్మకంగా మార్చాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రజల్లోకి వెళ్లి సభ విజయవంతం కావడంలో పాత్ర వహించాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ప్రజల్లో ఉత్సాహం నింపి, ప్రధానమంత్రిని అదుతే స్వాగతం పలుకుదాం. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సభగా నిలవాలని అన్నారు. తదుపరి, సభా ప్రాంగణం, వేదిక, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, నీటి సదుపాయం, మీడియా సౌకర్యాలు, వాలంటీర్ వ్యవస్థ వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాని పర్యటన రాష్ట్రానికి మరో కొత్త అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. ఈ కార్యక్రమం కేవలం ఒక సభ కాదు, ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి యాత్రకు నూతన దిశా నిర్దేశం చేసే ఘట్టం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సభ విజయవంతం కోసం అందరూ ఒకే తాటిపై నిలిచి, సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు



## జలదుర్గంలో తాగు నీటి సమస్యను పరిష్కరించండి

**ఖాళీ బిందెలతో సచివాలయం ఎదుట మహిళల నిరసన.**




బేతంచెర్ల అక్టోబర్ 15 ( నందిపత్రిక ). ప్యాపిలి మండల పరిధిలోని జలదుర్గం మేజర్ గ్రామ పంచాయతీ కొత్త కొట్టాల ఏరియాలో ఉన్న పేద ప్రజలు మూడు నెలలుగా తాగునీరు సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, వారి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ వ్యవహరించడంతో, కాలనీలోని మహిళలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు చేతపట్టి,మా కాలనీలోని త్రాగునీటి సమస్యను పరిష్కరించండి మహా ప్రభో! అంటూ నినాదాలు చేస్తూ సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కదిలే ప్రసక్తి లేదని, గంటకు పైగా సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ నాయకులు %యా:యా%.రహిమాన్,నక్కి శ్రీకాంత్,జలదుర్గం నాయకులు పద్మశాలి.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్డే శీను,వడ్డే.కృష?, సెంట్రింగ్.మధు లక్ష్మన్న, మద్దిలేటి, ఆనందు,వీరభద్రుడు,నాగరాజు,సువర?,లక్ష్మీదేవి,మహేశ్వరమ్మ, రాజేశ్వరి లతోపాటు కాలనీలోని మహిళలు ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఏలూరు ఎమ్మెల్యే



బనగానపల్లె అక్టోబర్ 15 నందిపత్రిక ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష?య్య బుధవారం యాగంటి ఉమామహేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమము నందు బండి మౌలీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలి.

**కేసముద్రం ఎడిఈ మచ్చ ఐలయ్య**



కేసముద్రం, అక్టోబర్ 15(నంది పత్రిక): పొలం బాట, విద్యుత్ ప్రమాదాలపై అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య బుధవారం ఇనుగుర్తి సబ్ డివిజన్ పరిధిలోని కల్వల గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్, మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని, అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. కల్వల గ్రామంలోని రైతులకి ఉన్న విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం, లైన్ తెగి కింద పడినప్పుడు వెంటనే రైతులు తమ లైన్ మెన్ లేదా ఏఈకి సమాచారం అందించాలని కోరారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కేసముద్రం, ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు, విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ లైన్ మెన్ శ్రీనును పరామర్శించిన హరీష్ నాయక్.



కేసముద్రం, అక్టోబర్ 15(నంది పత్రిక): కేసముద్రం మండలంలోని కొత్తూరు ఎస్సీ కాలనీకి చెందిన మేడి శ్రీనువాసు అబ్బాయి సుశ్రీత్ దరహాస్ ఇటీవల మృతి చెందగా బుధవారం బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంతో ఉండాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. హరీష్ నాయక్ తో పాటు శీలం సత్యనారాయణ, మిట్టగడుపుల జలేందర్ పాల్గొన్నారు.

# ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న కన్నతల్లిని, జన్మభూమిని మర్చిపోకూడదు..







**పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం స్కూల్లో ఓనమాలు నేర్చి నేడు కేరళ డీజీపీగా పనిచేస్తున్న...**
**నా తల్లిదండ్రులు, గురువులు మార్గదర్శకత్వం, స్నేహితులు ప్రేమ నన్ను ఉన్నతంగా నిలిపాయి అనడంలో సందేహం లేదు...**
**జీవితంలో అత్యున్నతమైనది "కృతజ్ఞత" దానగుణం ఔన్నత్యానికి, వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడతాయి..**
**విద్యార్థులు సోషల్ మీడియా మాయలో జీవితానికి అడ్డంకులు ఏర్పరచుకోవద్దు..**
**మాదకద్రవ్యాలు సవాలు నుండి మన చిన్నారులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉంది...**
**కేరళ రాష్ట్ర డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్, ఐపిఎస్.,**

వీరవాసరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 15,నంది పత్రిక పోలీసింగ్ అనేది నిరాడంబర అధికారిగా ఉండడమే కాకుండా, ప్రజల జీవితాలకు నమ్మకం కలిగించడం ఒక బాధ్యత అని కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జన్మించి, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ఒక అత్యున్నత పదవిలో పనిచేస్తున్న రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కు వీరవాసరం గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బంధువులు, స్నేహితులు మధ్య మంగళవారం వీరవాసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా సన్మాన కార్యక్రమంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, వీరవాసరం పాఠశాలలో చదువుకున్న ఉన్నత అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కేరళ రాష్ట్ర డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, కేరళ రాష్ట్రం డీజిపి గా ఎదగడానికి ప్రధాన కారణం గురువులు, ఊరి ప్రజల ఆశీస్సులే కారణం అన్నారు. ఇదే ఊరిలో నాతో పాటు ఇంట్లో పూర్తి చేసుకున్న ఎం. సుబ్బారెడ్డి, చికిలే సుధాకర్, నేను ఆల్ ఇండియా సర్వీసులకు ఎంపిక రావడం, వివిధ రాష్ట్రాల్లో అత్యున్నత పదవులలో ఉండడం వీరవాసరం ఖ్యాతి దేశం మొత్తం తెలిసిందన్నారు. జీవితం అనేది శక్తి, సమయం యొక్క భవిష్యత్తు (%ాఅటవ అం ఖ టబ్బతీవ శీట్ అవవ శీట వఅవతీస్త్రఎ%) గా వరి?ంచారు. ఆరోజును ఎలా వాడుకుందాం, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలనేది ప్రధానంగా పెట్టుకోవాలన్నారు. ఏదైనా సాధించాలంటే ఫిజికల్ ఎనర్జీ, మెంటల్ ఎనర్జీ, ఎమోషనల్ ఎనర్జీ, స్పిరిట్యువల్ ఎనర్జీ అనేవి ప్రధానంగా ఉండాలని, ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. నేను సాధారణ విద్యార్థిని ఐపీఎస్ సాధించడంలో యోగ్యత, యోగం కూడా కలిసి ఉన్నాయన్నారు. యోగ్యత ఉంటే యోగం భగవంతుడు చూపిస్తాడని వ్యాఖ్యానించారు. మన పుట్టిన ప్రదేశానికి, చదువుకున్న ప్రాంతానికి, విద్య నేర్పిన గురువులకు, స్నేహితులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఫర్ గివ్ నెస్ ఉండాలన్నారు. ఎప్పుడూ కూడా విద్యార్థులు గుర్తుంచుకోవాల్సింది పోలిక ఉండకూడదని, అది ఔన్నత్యానికి ఉపయోగపడుతుందన్నారు. దానగుణం ఔన్నత్యానికి, వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. పొలం పనులు కూడా చేశానని, విద్యార్థులు గురువుల ఉపదేశాలలు, మార్గదర్శకంలో ఎంతో సాధించగలరన్నారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. సర్వీసును ఆనందిస్తూ, కష్టనష్టాలను అనుభవిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. పోలీసింగ్ అనేది సాధారణ అధికారిక ఉండటంతోపాటు, ప్రజల జీవితాల్లో నమ్మకం కలిగించడం ఒక బాధ్యత అన్నారు. కేరళ రాష్ట్రంలో పెద్ద ఛాలెంజింగ్ గా ఉన్న, ప్రజల పక్షాన కృషి చేశానని, కృషి చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. మనం చేసే పనిలో ఆత్మీయత, గొప్పతనం అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. ఇంటర్నెట్ కు పిల్లలు బానిసలు కాకూడదని, సరైన మార్గంలో వాడుకోవాలన్నారు. లేకపోతే జీవితంలో అడ్డంకులను ఎదుర్కోవాల్సి వస్తుందని, తల్లిదండ్రులు పిల్లలు దీని బారిన పడకుండా చూడాలన్న. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల వినియోగం ఒక సవాలుగా ఉందని పోలీస్ వ్యవస్థ ఎంత కట్టడి చేసిన, మన పిల్లలను కాపాడుకోవడానికి అదనంగా సామాజిక బాధ్యత అవసరం అన్నారు. స్ఫూర్తిదాయకంగా సాగిన ప్రసంగం అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. చివరిగా జై వీరవాసరం.. జై ఆంధ్ర ప్రదేశ్.. జైహింద్ అంటూ ప్రసంగాన్ని ముగించారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేరళ డిజిపి గా రావాడ ఆజాద్ చంద్రశేఖర్ పశ్చిమగోదావరి జిల్లావాసి కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. మన ప్రాంతం వారు కేరళ డీజీపీగా ఉండటం ఉమ్మడి, తెలుగు రాష్ట్రాలు ప్రజలు ఎంతో అభినందించవలసిన విషయం అన్నారు. తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు పాత్ర ఎంతో విలువైనది అన్నారు. భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పునపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ నా నియోజకవర్గంలోని వ్యక్తి ఒక రాష్ట్రానికి డిజిపిగా కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి వీరవల్లి గోపాలకృష?, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, పాఠశాల, కళాశాల పూర్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, స్థానిక పెద్దలు, నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. .





## పెట్టుబడులకు స్వర్గధామిగా మారిన స్వర్ణాంధ్రప్రదేశ్...

### టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....



అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 15 నంది పత్రిక రాష్ట్రంలో పెట్టుబడులకు బిందువుగా ఏపీ మారిందని విశాఖపట్నంలో. గూగుల్ టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ వంటి ప్రముఖ సంస్థల రాకతో రాష్ట్రం దేశంలోనే ఐటీ, డేటా సెంటర్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో గణనీయంగా వెలుగొందుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగుల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లోనే రాష్ట్రానికి రూ.10.06,799 కోట్ల పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు 9 లక్షల ఉద్యోగ అవకాశాలు లభించాయని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన ప్రోత్సాహక ప్యాకేజీలు ఫ్రెండ్లీ పాలసీలు ద్వారా పారిశ్రామిక వృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని. ముఖ్యంగా, పరిశ్రమాలకు భూమిని తక్కువ ధరవి కేటాయించడం పన్ను మినహాయింపులు, డీకార్బనైజేషన్ సబ్సిడీ వంటి విధానాలతో పరిశ్రమలు కొత్తగా రావడాన్ని ప్రోత్సహించిందని. సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థలో మరింత వేగవంతం చేసి ఎలక్ట్రానిక్ విధానంలో అనుమతులు ఇస్తుందని ఆయన తెలిపారు పోర్టులు ఎయిర్ పోర్టులు రోడ్లు లాజిస్టిక్స్ హెడ్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన తెలిపారు ఐటి, ఎలక్ట్రానిక్స్ గ్రీన్ ఎనర్జీ ఎనర్జీ, ఫార్మా టెక్స్ టైల్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు పలు రకాల పాలసీలను ప్రకటించిందని ఆయన తెలిపారు నైపుణ్యాభివృద్ధి ద్వారా పరిశ్రమలకు తగిన మానవ వనరులు అందజేయడం కోసం కాలేజీలలోనే విద్యార్థుల్లో స్కిల్ ను పెంచేందుకు ట్రైనింగ్ ఇస్తుందని ఆయన తెలిపారు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని. అందులో భాగంగా విశాఖను ఏఐ ఐటీ హబ్ గా మార్చేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు అంతపెద్ద డేటా సెంటర్ ను గూగుల్ సంస్థ రూ 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో ఏఐ సిటీని ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు టాటా కాన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్ 21 ఎకరాల్లో ఏర్పాటు కానుందని 14 వందల కోట్ల పెట్టుబడితో సుమారు 14వేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని ముందుడుగు వేసిందని ఆయన తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ కాగ్నిజెంట్ సంస్థ కూడా 21.31 ఎకరాల్లో డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుందని రూ 1.583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8000 మందికి ఈ సంవత్సరం ఉద్యోగాలు ఇస్తుందని ఈ రెండు సంస్థలు భూమిని కేవలం ఎకరా 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు ప్రపంచ టిక్ దిగ్గఏర్పాటు 14 కోట్ల పెట్టుబడితో 14 ప్రత్యక్ష ఉద్యోగాల కల 21.31 ఎకరాల్లో డేటా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు రూ 1583 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 8 వేల మందికి ఈ సంస్థ ఉద్యోగాలు ఇవ్వనున్నదని ఈ రెండు సంస్థలకు భూమిని కేవలం ఎకరా రూ. 99 పైసలు చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఆయన తెలిపారు ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద 1గిగా వాట్ డేటా సెంటర్ రూ 53 వేల కోట్లతో 25 వేల మంది కి ఉపాధి కల్పనకు ముందుకొచ్చిందని దీనిని అధికారం గానే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్ ప్రకటించిందని ఆయన తెలిపారు ప్రకటించిందని ఆయన తెలిపారు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ పెట్టుబడులకు కేంద్రం బిందువుగా రాష్ట్రాన్ని మార్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు మైక్రోసాఫ్ట్ చైర్మన్ బిల్ గేట్స్ మిట్టల్ గ్రూప్ టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్ వంటి టెక్ దిగ్గజ నేతలతో చంద్రబాబు సమావేశాలు నిర్వహించారని ఆయన తెలిపారు దావోస్ లో పర్యటించి రాష్ట్రములో పరిశ్రమలు స్థాపనకు ఉన్న అపార వనరులను అనుకూలతను పారిశ్రామికవేత్తలకు వివరించారని, చంద్రబాబు లోకేష్ ల పర్యటన లవల్ల రాష్టానికి పెట్టుబడులు రావడంతో దోహదపడ్డాయి ఆయన తెలిపారు

## ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి.

### కర్నూలు ఉమ్మడి జిల్లాటీడీపీ మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 15నంది పత్రిక జిల్లాలో ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేద్దామని టిడిపి కర్నూలు ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ మండలం పరిధిలోని అహోబిలంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ సారథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధానమంత్రి పాల్గొనే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తోనే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ క్షేత్రమైన శ్రీశైలానికి భారత ప్రధానమంత్రి రావడం ఎంతో శుభపరిణామమని, రాయలసీమ అభివృద్ధికి ప్రధానమంత్రి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేక పూజలు, దర్శనం అనంతరం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు లబ్ది చేకూరే అంశం, రాయలసీమ అందులో నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## దానాలలోకెల్లా రక్తదానం గొప్పది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 15, నంది పత్రికఅమూల్యమైన రక్తాన్ని దానం ఇవ్వడం ద్వారా మరొకరికి ప్రాణదాతగా నిలవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు బుధవారం పశ్చిమ గోదావరి శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భీమవరం టౌన్ హాల్లో నిర్వహించిన సి.పి.ఆర్ అవగాహన వారోత్సవం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా సిపిఆర్ ప్రక్రియను చేసి చూపించారు. అనంతరం రక్తదాతలతో మాట్లాడి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రాణరక్షణకు ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడమే సిపిఆర్ వారోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. సిపిఆర్ పై అవగాహన కలిగి ఉంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడడానికి వీలవుతుందన్నారు. రక్తదానం అనేది బృహత్తర కార్యమని, రక్తదానం ద్వారా సేకరించిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తుల ప్రాణాలను కాపాడడానికి వీలవుతుందన్నారు. రక్తం స్వయంగా ఉత్పత్తి చేయలేనిదని, కేవలం రక్తం సేకరణ ద్వారానే సాధ్యం అన్నారు. రక్తాన్ని ముందుగా సేకరించి సరైన పద్ధతుల్లో నిల్వ ఉంచి, అవసరమైన వారికి వినియోగించడం జరుగుతుందని, అప్పటికప్పుడు రక్తం సేకరించడం కష్ట సాధ్యం అన్నారు. దీని కారణంగానే రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడేందుకు సహకారం అందించాలన్నారు. నేడు నిర్వహించిన రక్తదాన శిబిరంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు, ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు సుమారు 350 మంది పాల్గొనడం ఎంతో సంతోషించదగిన విషయమని, రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. తొలుత రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ మరియు పశ్చిమ గోదావరి జిల్లా శాఖ అధ్యక్షురాలు చదలవాడ నాగరాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా శాఖ రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రి రాజు మాట్లాడుతూ ప్రజలందరూ సి.పి.ఆర్ శిక్షణ పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ రోజు కాపు కళ్యాణ మండపం వద్ద మహిళల కోసం, ఆదర్శనగర్ కోదండ రామాలయం వద్ద ప్రజల కోసం సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ గీతా బాయి, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ ఓబిలిశెట్టి కనకరాజు, రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ప్రవీణ్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ గోపిశెట్టి మురళీ కృష్ణ?రావు, కోఆర్డినేటర్ శీలం మల్లేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామి డ్రైవను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 15 :నంది పత్రిక జిల్లాలో నెలరోజుల పాటు "ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం సాయంత్రం ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్ పై ముద్రించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, దీనిలో భాగంగా ఈ నెల 15 నుండి నవంబర్,15వ తేదీ వరకు నెలరోజుల పాటు "ఏ పి ఐ ఐ సి పరిశ్రమ భాగస్వామ్య డ్రైవ్" అమలు చేస్తూ 4 వారాలపాటు పారిశ్రామిక ప్రాంతాలలో పారిశ్రామిక పార్కులను స్థిరత్వం, భద్రత మరియు పెట్టుబడిదారుల సంసిద్ధత యొక్క ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, పౌర మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, పచ్చదనం, నీరు %ఇ% ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.–

# జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరి, వారికుటుంబాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలి.





## సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు పూర్తి అవగాహన కలిగించాలి. అంగరంగ వైభవంగా "హేలాపురి ఉత్సవం" గ్రాండు షాపింగు ఫెస్టివల్. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 15 నంది పత్రిక:** స్థానిక సిఆర్ రెడ్డి కళాశాల గ్రౌండులో బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన మూడవ రోజు హేలాపురి ఉత్సవం గ్రాండు షాపింగు ఫెస్టివల్ ను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సందర్శించారు. ప్రతి స్టాల్ ను సందర్శించి, స్టాల్ లో ఉన్న వస్తువులు పాత ధర, కొత్త ధర తేడాను గమనించి, ఇదే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కొన్ని వస్తువులను జిల్లా కలెక్టరు కొనుగోలు చేశారు. ఈ సందరరేగా ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని, విద్యార్థులుచే ప్రదర్శించిన నృత్యాలు ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు తిలకించారు. ఈ సందరరేగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ ద్వారా తీసుకువచ్చిన సంస్కరణలు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారికి ప్రతినెల కొంత ఆదాయం పొందుతారని అన్నారు. ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని, జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ భారతీయ, రాష్ట్ర బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడ తాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ మంచి ఆదాయం పెరుగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఏలా మేలు జరిగిందో అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని అన్నారు. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని, కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్‌ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జిఎస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జిఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలసరి రూ 5 వేలు నుండు 15 వేలు ఆదాయం పొందుతారని తెలిపారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలు జీవితాలకు వెలుగులు నింపటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వాణిజ్యపన్నుల శాఖ

జాయింటు కమీషనరు నాగార్జున రావు, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, ఉపరవాణా కమీషనరు షేక్ కరీం, ఏలూరు నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్, కార్మిక శాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు, వివిధ శాఖలు అధికారులు, ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి వివిధ రకాలు వస్తువులు కొనుగోలు చేశారు..

## వైఎస్సార్సీపీ .. అంతా చీప్.. గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పార్థసారథి పార్థసారథి




**నూజివీడు:చీఫ్ బ్యూరో అక్టోబరు:15నంది పత్రిక** కుట్రలు.. కుతంత్రాలు వైఎస్సార్సీపీ నేతలకు కొత్తేం కాదు.. ప్రత్యేకించి జోగి రమేష్ లాంటి జగమెరిగిన కుట్రలు పన్నే వ్యక్తికి ప్రజలకు ఏం సమాధానం చెపుతారని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అన్నారు.. తమ నేత కళ్లల్లో కనిపించే ఆ క్రూరమైన ఆ ఆనందం కోసం ఎంతటి దారుణానికి అయినా ఒడిగాడతారనీ ప్రపంచం అంతటికీ తెలుసు. కాకపోతే తెలుగుదేశం పార్టీని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఎదుట దోషిగా నిలబెట్టడానికి ఇంత వికృత క్రీడ ఆడతారని కరడు గట్టిన క్రిమినల్స్ ఊహకి కూడా అందదేమోనని మంత్రి అన్నారు. స్వయంగా కల్తీ మద్యం తయారు చేయించి, ఎక్సైజ్ అధికారులకి లీకులిచ్చి రాష్ట్రం అంతా ఏరులుగా ప్రవహిస్తుంది అని, మద్యం తాగి జనం చనిపోతున్నారని దుష్ప్రచారం చేయించాలని, అల్లకల్లోలం సృష్టించాలని జోగి రమేష్ కుట్రలు పన్నారన్నారు. ఎంతో పకడ్బందీగా ప్రణాళిక రచించారని మంత్రి తెలిపారు.. కల్తీ మద్యం పరిశ్రమే పెట్టించారు. కానీ ప్రధాన నిందితుడు నోరు తెరిచి మొత్తం కుట్ర కోణం కక్కేయడ్డంతో ప్రజలే ఇపుడు చీ కొడుతున్నారన్నారు. ఇంత క్రిమినల్ రాజకీయమా ఇలాంటి నేతలా రాష్ట్రంలో రాజకీయం చేస్తున్నారని వణికి పోతున్నారని మంత్రి తెలిపారు. సీఎం చంద్ర బాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం దీనికి ధీటుగా సమాధానం చెపుతుందన్నారు. మరో సారి ఏ నాయకుడు ఇలాంటి ఆలోచనకూడా చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందని.. ఆ ఊహ కూడా రానివ్వకుండా మా ప్రభుత్వం చెక్ పెడుతుందన్నారు. ఇలాంటి వికృత క్రీడలకు మరోసారి ఎవరూ పాల్పడకుండా గట్టిగా బుద్ధి చెపుతామన్నారు. రాజకీయం రాజకీయంలా ఉండాలి. ఇలా క్రూరంగా మారకూడదన్నారు. అడ్డూ అదుపు లేని వైఎస్సార్సీపీ అరాచకాలను ప్రజలూ గమనిస్తున్నారన్నారు. ఇలాంటి దారుణాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లోనూ ఆందోళన కనపడుతుంది. ప్రభుత్వ మద్యం పాలసీ వల్ల నాణ్యమైన లిక్కర్ తాగుతున్నామనుకుంటున్నారు. కాని అందులోనూ విషం ఉంటుందేమోననే ఆలోచన వారీని భయకంపితులను చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కల్తీ మద్యం సంఘటనతో వైఎస్సార్సీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆ కాస్త ఆదరణ సున్నకు పడిపోవడం ఖాయం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజామోదంతో పని చేస్తుంది.. కుట్రకోణంతో రాజకీయం అడ్డం పెట్టుకుని ప్రజలను దారుణంగా దెబ్బ తీయాలని ఆలోచన చేస్తే అదే వారికి ఎదురు తిరగడం మాత్రం ఖాయం అని మంత్రి అన్నారు. వైస్సార్సీపీ కుట్రలు ప్రజల కళ్ళకు కట్టినట్టు బట్టబయలు చేస్తామని ప్రజలే చీ కొట్టేలా చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ప్రధాని విజయోత్సవ సభకు కర్నూల్ బయలుదేరిన బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 15నంది పత్రిక** గురువారం కర్నూలు లో జరగనున్న సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరు కానున్నందున ఈ సభకు హాజరగుటకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి బయలుదేరిన వీఐపీలు, వ్యాపారవేత్తలు, ఎం ఎం ఎస్ ఎం ఇ లు, టాక్స్ పేయర్స్ బుధవారం సాయంత్రం భీమవరం కొత్త బస్టాండ్ నుండి బయలుదేరి వెళ్తున్న ఆర్టీసీ బస్సును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన విజయోత్సవ సభకు వెళ్లే ప్రముఖులకు అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రేపు కర్నూలులో జరిగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభకు ఈరోజు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నుండి 400 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. వీరందరికీ త్రాగునీరు, అల్పాహారం, భోజన వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కర్నూలు ప్రధానమంత్రి సభకు హాజరై తిరిగి వచ్చేవరకు ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకునేందుకు ఒక లైజన్ అధికారిని బస్సులో వెళ్ళిన వారితో పంపటం జరిగిందని అన్నారు. అలాగే ఎప్పటికప్పుడు వీరి సమాచారం తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సంబంధించిన ఒక సీనియర్ ఉద్యోగిని నియమించటం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి.శైలజ, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా జీఎస్టీ అధికారి కేథేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులకండ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయ అభివృద్ధి కి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయం...





## జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్

**పులివెందులచీఫ్ బ్యూరో,అక్టోబర్ 15నంది పత్రిక:** ప్రకృతి వ్యవసాయ అభివృద్ధి కి ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న ప్రాధాన్యత అభి నందనీయమని జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్(.డాక్టర్ ఫిలిప్పీ అకెర్మన్న)తెలిపారు... బుధవారం పులివెందుల పట్టణ శివారు లో గల ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఎకాలజీ రీసెర్చ్ %డ% లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ ( ఇగ్గార్ల) ను జర్మన్ ఫెడరల్ ప్రభుత్వ అంబాసిడర్ డాక్టర్ ఫిలిప్ అకెర్మాన్( డాక్టర్.ఫిలిప్పీ అకెర్మన్న) సందర్శించారు. వీరితో పాటు బెంగుళూరు కాన్సుల్ జనరల్ అమిత దేశాయ్, కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు నుంచి నాచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ సంగీత అగర్వాల్ కూడా అకాడమీ ని సందర్శించారు.లిఈ సందరరేగా జర్మన్ ప్రభుత్వ అంబాసిడర్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ లోని రైతులతో పాటు మరియు దేశంలోని మిగతా ప్రాంతాల వారికి కూడా, కృత్రిమ ఎరువులు మరియు పురుగు మందులను నివారించి ఆదాయాన్ని మరియు నేల ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలో నేర్పడానికి ప్రకృతి ( న్యాచురలార్మింగ్) వ్యవసాయ క్షేత్రాలను అభివృద్ధిచేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయంలో పురోగతిని చూశానని , రైతులతో మాట్లాడటం వల్ల ప్రకృతి వ్యవసాయం అదుతేమైన పురోగతి సాధించిందని అర్థం అవుతుందనన్నారు.ఈ విధానం గ్రామీణ సమాజం లోని రైతులకు,చిన్న కమతాలు ఉన్నవారికి కూడా,బలమైన ప్రభావాన్ని చూపు తోందని,రైతు ఉత్పత్తి, శ్రేయస్సుతో పాటు ఆదాయాన్ని పెంచు కోగలరని చెప్పారు.లి ఇండో-జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రో ఎకాలజీ రీసెర్చ్ అండ్ లెర్నింగ్ (ఇగ్గార్ల) చాలా ఆసక్తికరమైన ప్రాజెక్ట్ అని నేనుభావిస్తున్నానని,వ్యవసాయ నిపుణులు మరియు విశ్వవిద్యాలయ ఇంజనీర్ల తో కలిసి ప్రకృతివ్యవసాయ పద్ధతులను మెరుగు పరచ వచ్చునని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ రోజుల్లో రైతులు చాలా కృత్రిమ ఎరువులనుఉపయోగిస్తున్నారని,చిన్న కమతాలు ఉన్న రైతులు మరీ ఎక్కువ గా పురుగు మందులను వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు . ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా, పెట్టుబడి చాలా తక్కువ గా ఉంటుందని మరియు పంట దిగుబడి ఫలితం చాలా మెరుగ్గా ఉంటుందని న్నారు.లి జర్మనీ ప్రభుత్వం రాష్ట్రంలో సహాయం చేస్తుండటం నాకు చాలా గర్వంగా ఉందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతి ని మరింత అభివృద్ధి చేస్తుందని,ఇది రైతుల జీవితాలకు చాలా లాభదాయకం అని భావిస్తున్నట్లు తెలిపారు . అకాడమీ లో జరుగుతున్న కార్యక్రమాలు చాలా సంతృప్తి నిఇచ్చాయని,రైతు శాస్త్రవేత్తలలో మహిళలు కూడా ఉండటం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్మన్ కే ఎఫ్ డబ్ల్యు బ్యాంకు అందిస్తున్న సహకారం ఎన్నో ఫలాలను అందిస్తున్నాయని ప్రశంసిస్తూ ఈసందరరే గా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత తరుణం లో మీ సహకారం మరింత అవశ్యం అని జర్మన్ బృందానికి గుర్తు చేసారు.లి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. ముఖ్యంగా కడప జిల్లా లో హార్టికల్చర్ పంటలు బాగా విస్తృతంగాపండిస్తున్నారనన్నారు.దాంట్లో బాగా కెమికల్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ కాకుండా నాచురల్ విధానం తోటి ఆవు పేడ,ఆవు మూత్రంతో చేసినటు వంటిఎరువులతో, కషాయాలతో,నాచురల్ ఇన్ ఇన్పుట్స్ తో పంటలు పండించే విధానానికి శ్రీకారం చుట్టారనన్నారు. దీనికి జర్మన్ ప్రభుత్వం ఫండింగ్ ఏర్పాటు చేశారని. కావున ఈ వ్యవస్థను చూడడానికి జర్మన్ బృందం వచ్చారని తెలిపారు.లి ప్రకృతి వ్యవసాయం లో జరుగుతున్నటువంటి పరిశోధనలు రైతాంగానికి లాభంచేకూరుతుందనన్నారు.అదే విధంగా రైతులు సాయం తీసుకుంటూ నాలుగు సంవత్సరాలు పాటు ట్రైనింగ్ అవుతారని, అలాగే మెంటార్స్ ట్రైనింగ్ అవుతారని, వాళ్లందరి తోటి ఇంటరాక్ట్ అవ్వడానికి, అలాగే నాచురల్ ఫార్మింగ్ ను ప్రతి పొలంలోకి తీసుకు రావడానికి చేసే కృషి లో భాగంగా ఈ బృందం సందర్శన కలదనన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర?ం ను పెంచుటకు జర్మన్ ప్రభుత్వం అందిస్తున్న సాయం గొప్పదనన్నారు.లి ఈ సందరరేగా ప్రభుత్వ అంబాసిడర్, బృందం వారిని, ప్రత్యేక కార్యదర్శి సన్మానించగా, ప్రత్యేక కార్యదర్శి వారిని జిల్లా కలెక్టర్ వారు, జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేక కార్యదర్శి వారు సన్మానించారు..ఈ కార్యక్రమంలో అకాడమీ ఏ ఓ శివారెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు






## ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం పరిశీలన.

**కేసముద్రం, అక్టోబర్ 15(నంది పత్రిక):** కల్వల గ్రామంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల వసతిగృహాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం కేసముద్రం మండల ప్రత్యేకాధికారి, మహబూబాబాద్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మధు సుధన్ రాజ్ సందర్శించి, వసతి గృహంలోని వంటగది, సామాను భద్రపరచు గది, చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశీలించి కేర్ టేకర్ ఉమకు తగు సూచనలు చేశారు. ప్రభుత్వం అందజేసిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్జ్యోతి, కారోబార్ కందిపాటి నాగరాజు, కేర్ టేకర్ ఉమ, వంట సిబ్బంది సుధారాణి, నజ్మా, కవిత తదితరులు పాల్గొన్నారు.



## కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. వరుసగా రెండు రోజుల పాటు నష్టాలను చవిచూసిన సూచీలు ఈ రోజు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి. రెండు రోజులుగా మార్కెట్లు నష్టాల్లో ముగియడంతో మదుపరులు కనిష్ఠాల వద్ద కొనుగోళ్లకు ఆసక్తి చూపారు. దీని ఫలితంగా సూచీలు లాభాల బాట పట్టాయి.

సెన్సెక్స్ 590 పాయింట్లు, నిఫ్టీ 170 పాయింట్లు లాభపడ్డాయి. రోజంతా సూచీలు లాభాల్లోనే కొనసాగాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ అధిక లాభాలను పొందాయి. ఏషియన్ పేయింట్స్, ఎల్ అండ్ టీ, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ సైతం లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు మాత్రం నష్టాలను మూటగట్టుకున్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఆసియా మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిశాయి. రూపాయి మారకంతో డాలర్ విలువ 88.10కి చేరింది.



# పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.





## ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను శంకుస్థాపన చేసిన.... రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 15(నంది పత్రిక)** పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుదవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఎస్. సి. కాలనీ అంగన్వాడీ సెంటర్ సమీపంలో ఒక కోటి యాబై లక్షల రూపాయల నిధులతో ముస్లీం కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని సీతక్క అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని పేదల కోసం నిరంతరం పనిచేస్తుందని మంత్రి అన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహరీ గోడ లను నిధులు ఇచ్చామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ మొదటి విడతలో ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసినందుకు మంత్రి కి ముస్లిం సోదరుల తరుపున సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్.ఆర్ టీ ఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు జమ మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధికారి సుజావత్ సర్కార్, సులేమాన్, గీయా, అక్బర్, అబ్దుల్ రావుఫ్, వాజిద్ , చాంద్, ఖలీల్, గౌస్, షరీఫ్ ఖాన్, సలీం, గని , ఖాజా, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కమిటి సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు: హరీశ్ రావు

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు చోరీ జరిగిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్లు చోరీపై ఎందుకు మాట్లాడట లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీతను గెలిపించాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని, ఆడబిడ్డలను అవమానించే విధంగా మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. విజ్ఞత మరిచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని హరీశ్ రావు నిలదీశారు. రాహుల్ గాంధీ వచ్చి మొహబ్బత్ కీ దుకాణ్ అంటారని, కానీ హైడ్రా ఏమో హైదరాబాద్ నగరంలో పేదల ఇళ్లను కూల్చివేస్తుందని, ఇదేనా ఆయన చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అని విమర్శించారు. పండుగ రోజు కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సునీతను ఓడించాలని 20 వేల దొంగ ఓట్లు కూడగట్టుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడం కూడా కష్టమేనని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో నీటి దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

## కొడుకు పట్టించుకోవడం లేదని రూ. 3 కోట్ల పొలాన్ని ప్రభుత్వానికి అందించిన మాజీ ఎంపీపీ

కొడుకు పట్టించుకోవడం లేదని మనస్తాపం చెందిన ఓ తండ్రి తనకు చెందిన రూ. 3 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. ఈ ఘటన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో చోటు చేసుకుంది. ఎల్కతుర్తికి చెందిన మాజీ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, వసంత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె వివాహం తర్వాత అమెరికాలో స్థిరపడ్డారు. కుమారుడు కూడా అమెరికాలో ఉద్యోగం చేసి 2016లో తిరిగి వచ్చారు.కుమారుడు రంజిత్ హన్మకొండలో భార్య, పిల్లలతో కలిసి సొంతింట్లో నివసిస్తున్నారు. తన భార్య వసంత నాలుగేళ్ల క్రితం మృతి చెందారని, అప్పటి నుంచి కుమారుడు తనను పట్టించుకోవడం లేదని శ్యాంసుందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, తన ఆస్తి మొత్తాన్ని తనకు తెలియకుండానే కుమారుడు పట్టా చేయించుకున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కారణంగానే తనను పట్టించుకోని కుమారుడికి ఆస్తి దక్కకుండా తన పేరున ఉన్న మూడెకరాల పొలాన్ని ప్రభుత్వానికి అప్పగించినట్లు శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రులను చూసుకోలేని వ్యక్తికి ఆస్తి అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని, అందుకు అనుగుణంగానే తాను ఈ నిర?యం తీసుకున్నానని ఆయన స్పష్టం చేశారు. ఆ భూమిలో తన భార్య జ్ఞాపకార్థం భవనాలు నిర్మించి ప్రజలకు అంకితం చేయాలని ఆయన కోరారు.

## బీహార్‌లో బీజేపీ రెండో జాబితా విడుదల.. సింగర్ మైథిలీకి టిక్కెట్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తమ అభ్యర్థుల రెండో జాబితాను విడుదల చేసింది. ప్రముఖ గాయకురాలు మైథిలీ ఠాకూర్ అలీ నగర్ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నారు. మాజీ ఐపీఎస్ అధికారి ఆనంద్ మిశ్రా బక్సర్ నియోజకవర్గం నుండి బరిలోకి దిగనున్నారు. ఈ మేరకు బీజేపీ 12 మంది అభ్యర్థుల పేర్లను, వారు పోటీ చేసే నియోజకవర్గాలను ప్రకటించింది. బీహార్‌లోని మధుబని జిల్లా, బేనిపట్టికి చెందిన మైథిలీ ఠాకూర్ ఇటీవల బీజేపీలో చేరారు. ఒకవేళ అవకాశం వస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మైథిలీ గతంలోనే తెలిపారు. ఆమెను ఎన్నికల కమిషన్ ఇదివరకే బీహార్ స్టేట్ ఐకాన్‌గా నియమించింది. రాష్ట్రానికి సాంస్కృతిక రాయబారిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీజేపీ మొత్తం 101 స్థానాలకు గాను ఇప్పటివరకు 83 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. సోమవారం 71 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి.




## ఇకపై ఫోన్‌తో బస్సును ఆపేయొచ్చు!

### మహిళల కోసం ఆర్టీసీ 'గమ్యం' యాప్‌లో కొత్త సదుపాయం



ప్రజా రవాణాను మరింత సౌకర్యంగా మార్చేందుకు టీఎసఆర్టీసీ నిర్వహిస్తున్న 'గమ్యం' యాప్‌లో మహిళా ప్రయాణికుల కోసం సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడం వల్ల మహిళలు రోడ్డుపై ఆర్టీసీ బస్సు ను నిలిపి అందులో ప్రయాణించవచ్చు. అయితే ఈ సదుపాయం సాయంత్రం 7 నుంచి ఉదయం 5 గంటల మధ్య మాత్రమే అందుబాటులో ఉంటుంది. మహిళలు గమ్యం యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడంతో సెల్ ఫోన్ స్క్రీన్ మొత్తం ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని కదపడం వల్ల.. వారిని మహిళా ప్రయాణికులుగా గుర్తించి డ్రైవర్ వెంటనే బస్సు నిలుపుతారు.

## ప్రహరీ గోడ కూలిన ఒకరు మృతి పలువురికి గాయాలు

రంగారెడ్డి జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాల్టీలోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం నెలకొంది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా.. సోమవారం తెల్లవారుజామున స్థానిక వీ కన్వెన్షన్ హాల్ ప్రహరీ గోడ కూలింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. ఇక మృతదేహాన్నిసైతం పోలీసులు స్వాధీనం చేసుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు గగన్ (50)గా పోలీసులు గుర్తించారు. ఇక వీ కన్వెన్షన్ హల్ ప్రహరీ గోడను అనుకుని అపర? ఆర్ఎంసీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు షెడ్లుగా వేసుకుని వారు నివాసం ఉంటున్నారు. ఒక్కసారిగా షెడ్లపై గోడ కూలడంతో.. నిద్రిస్తున్న కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి.

## వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడిగుడ్డును తీసుకువస్తే, టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "గత మూడు రోజులుగా వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఏమాత్రం స్పష్టంగా మాట్లాడటం లేదు. వారి మాటలను ఒకసారి శాంతంగా చూసి, రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అక్టోబర్ 14, 2025 ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రాత్మక రోజు" అని అన్నారు. గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ హబ్‌ని విశాఖలో స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆయన తెలిపారు. మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ. 3,22,000 కోట్లు ఉంటే, సగటున ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుంటే ఐదేళ్లలో ఇది రూ. 32,000 కోట్లు వంటి పెద్ద అంకెలకు చేరుతుందని అన్నారు. ఇలాంటి పెట్టుబడిని దేశంలో మొట్టమొదటిసారిగా గొప్ప స్థాయిలో ఆకర్షించడం విషయంలో కొందరు విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని ప్రశ్నించారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఇలాంటి గూగుల్ డేటా హబ్ ఆంధ్రకు వెళ్లిందేంటని చాలా రాష్ట్రాలు బాధపడుతున్నాయని ఆయన అన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందని వైసీపీ విమర్శించడం బాధాకరమని అన్నారు. "మనకి ఏదైనా తెలియకపోతే గూగుల్ చేస్తాం.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.

### నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన.





**కేసముద్రం, అక్టోబర్ 15 (నంది పత్రిక)**: కేసముద్రం మండలం లోని వెంకటగిరి గ్రామంలో ఎంఎన్ఆర్ఇజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. అలాగే ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, ఆర్టీఎ సభ్యులు రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, ఎమ్మార్వో వివేక్, ఎంపీడీవో క్రాంతి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వివేకవర్ధినిలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.



**కేసముద్రం, అక్టోబర్ 15(నంది పత్రిక):** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, "మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా"గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం మాట్లాడుతూ "డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ. సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారు. విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయాలి. కలాం చెప్పిన "కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయండి" అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు నాయకుల అక్రమ అరెస్టులు అన్యాయం.



**కేసముద్రం, అక్టోబర్ 15(నంది పత్రిక):** హైదరాబాద్‌లో జరగబోయే ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ధర్నాకు వెళ్తున్న ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి పులిగిల్ల బాలమల్లును పోలీసులు అన్యాయంగా అరెస్టు చేయడాన్ని ఐఎఫ్టియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్ట ప్రకారం అనుమతి తీసుకుని జరుగుతున్న ధర్నాకు వెళ్లకుండా అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రశ్నించే గొంతుకలను నొక్కివేయడమే అవుతుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. "కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ దమనకర వైఖరిని బహిర్గతం చేస్తుందని, ఈ చర్యను వెంటనే వెనక్కి తీసుకోవాలి. కార్మికులపై జరిగే దమన చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐఎఫ్టియు బలమైన ఉద్యమం చేపడుతుందని స్పష్టం చేశారు.

## ఘనంగా బీజేపీ మండల అధ్యక్షుడు వేడుకలు



**మహానంది అక్టోబర్ 15 (నంది పత్రిక):-** మహనంది మండల బీజేపీ అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్ కుమారుడి సూర్య దేవాన్స్ ప్రథమ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నూలు వెంకటరంగయ్య తదితరులు హాజరై చిన్నారునికి ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com